


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 27 ఆగస్టు 2025

పేజీలు 18




# కదిరిలో వినాయక చవితి సందడి

## పూజా సామాగ్రి కొనుగోలులో పట్టణవాసులు

పెద్ద పెద్ద వినాయక విగ్రహాల ప్రతిమలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలించిన యువత

## పట్టణ వాసులతో కిక్కిరిసిన దుకాణాలు

కదిరి పరిసర మండలాల్లోని గ్రామాలకు చెందిన వారు పట్టణంలోని పెద్దపెద్ద వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసి ట్రాక్టర్లు, బొలెరో వాహనాల ద్వారా తమ గ్రామాలకు తరలించారు.



05



నేడు వినాయక చతుర్థి పర్వదినం సందర్భంగా కదిరి పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. తెలుగు ప్రజలు వినాయక చవితి పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తెలుగు వారికి మొదటి పండుగ వినాయక చతుర్థి. అన్ని దేవుళ్ళ కన్నా వినాయకుడి మిన్నగా ప్రజలు భావించి విఘ్నేశ్వరుడికి పూజలు చేసి తమ కోర్కెలను నెరవేర్చాలని భక్తులు ఆరాధిస్తారు. పట్టణంలో పండుగ సందర్భంగా మంగళవారం పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు పట్టణవాసులు నిమగ్నమయ్యారు.

కదిరి, మేజర్ న్యూస్

సత్యసాయి నూరవ జయంతిలోపు పనులు పూర్తి కావాలి

05

ఎరువుల దుకాణాలను తనిఖీచేసిన అధికారులు.

05

అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు **నిధులు మంజూరు చేయండి**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామిని కోరిన శింగనమల ఎమ్మెల్యే

04









## అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తజనసందోహం

**అశేషంగా హాజరై మొక్కులు తీర్చుకున్న భక్తులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: శ్రావణ అమావాస్య ముగియడంతో రాయదుర్గం నియోజకవర్గంలో మంగళవారం అమ్మవారి జాతరలు ప్రారంభం అయ్యాయి. పట్టణంలోని మధు థియేటర్ సమీపంలో వున్న దుగ్గిలమ్మ, కోట ఏరియాలో మారెమ్మ, నేసేపేటలోని దండుమారెమ్మ,



ఓబుళాచారి రోడ్డులోని కొల్లాపురమ్మ, పట్టణ పరిసరాల్లో వున్న కుంటి మారెమ్మ, గాలి మారెమ్మ ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి జాతర సందర్భంగా ఆయా ఆలయాల్లో మహిళలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు

మిగతా 3లో

సిఏ విద్యను పూర్తి చేసి పట్టా పొందిన అనుష నాయుడు

మిగతా 5లో



# ది లీడర్

టీడీపీ జిల్లా అధ్యక్షుని రేసులో అర్బన్ బ్యాంక్ చైర్మన్, నవతరం నాయకుడు జే ఎల్ మురళీదర్

సీనియారిటీకి.. సిన్సియార్టీకి కేరాఫ్ జేఎల్

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లోనూ ఆదరణ.. సత్సంబంధాలు

అందరివాడుగా దేశం పార్టీలో గుర్తింపు...

04




ఉద్యాన పంటలను

## విస్తృతంగా సాగు చేయండి...

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

కీరదోస పంట, షెడ్ నెట్ హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మిగతా 5లో

## బూదగవి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్లో రైతులు సాగు చేసిన ప్రతి పంట వివరాలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు . మంగళవారం మండలంలోని బుధగవి గ్రామంలో ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులను సమావేశపరిచి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్, ఈ పంట నమోదు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ రైతులు సాగుచేసిన ఆముదం పంట పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలో శనగపచ్చ పురుగు, నామాల పురుగు, పచ్చ దోమ ఉన్నట్లు గుర్తు చేశారు. పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. లేదంటే కోరా జిన్ 60 ఎమ్.ఎల్ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. బ్యాంకు నుంచి రుణం తీసుకున్న రైతులు బీమా ప్రీమియం చెల్లించేందుకు ఈ నెల ఆగస్టు 30వ తేదీ వరకు గడువు ఉందని రైతుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో రామకృష్ణుడు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ నారాయణ, ఎంపీఈవో బండి హేమ, స్థానిక రైతులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోండి



రాయదుర్గం, మేజర్ న్యూస్: భాద్రపదమాసం చవితిని పురస్కరించుకుని నేడు జరుపుకునే వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప తెలిపారు. మున్సిపల్ కార్యాలయం తన చాంబర్ లో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, అర్బన్ సీఐ జయానాయక్ లతో కలిసి మంగళవారం వినాయక మండలి కమిటీల నిర్వాహకులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆయా మండపాల కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలని సూచించారు. అలాగే నిమజ్జనం రోజున కూడా పోలీసులు, అధికారుల సూచనలు పాటిస్తూ శాంతియుతంగా ఊరేగింపు జరుపుకోవాలని తెలియజేశారు. ఆయా శాఖల అధికారులు కూడా వినాయకమండపాల నిర్వాహకులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తారని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులతో పాటు వైఎస్సార్సీపీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, పార్టీ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జాప్ నగర కమిటీకి సత్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి సుబ్రమణ్యంరెడ్డి (భాస్కర్‌రెడ్డి)ల ఆధ్వర్యంలో అనంతపురం నగర కమిటీ సభ్యులను పలువురు పాత్రికేయులు, మిత్రులు సత్కరించారు. ఇటీవల నగర అధ్యక్షులుగా చెరుకూరి రామాంజనేయులు, నగర ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, నగర కార్యదర్శిగా కుంచపు భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఎనుముల కుల్లాయప్ప, కోశాధికారిగా హరికృష్ణలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా జాప్ నగర కమిటీ సభ్యులను శాలువాలతో పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో రవి, మహేంద్ర, నరేంద్ర, అనిల్, డేనియల్, రాజేష్, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## కంబదూరు పంచాయతీ అభివృద్ధి చేయాలని ముందుకు వచ్చిన రివ్యూ పవర్ కంపెనీ

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలో వెనుకబడిన బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు నిలయమైన కంబదూరు పంచాయతీ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో (రెన్యూ పవర్ కంపెనీ) టీం సభ్యులతో చర్చించి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం స్థానిక ఎస్సీ కాలనీలో నూతన ఫిల్టర్ వాటర్ ను (రెన్యూ పవర్ కంపెనీ) టీం సభ్యులు మరియు సర్పంచ్ పద్మావతమ్మ ప్రారంభించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం బెంచీలు మరియు విద్యార్థుల సౌకర్యం మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో సోలార్ విద్యుత్ దీపాలు మరియు కుర్చీలను వితరణ చేసిన టీం సభ్యుల సహకారంతో పంచాయతీ అభివృద్ధి కోసం వీధి దీపాలు (సోలార్) బలుపులను కమమలేశ్వర స్వామి టెంపుల్ మరియు తదితర దేవాలయాల వద్ద 10 సోలార్ వీధి



దీపాలను కంబదూరు పంచాయతీ అభివృద్ధి కోసం కేటాయించిన కంపెనీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంబదూరు సర్పంచ్ పద్మావతమ్మ తనయుడు గంగాధర, ఎంపీటీసీ మల్లేశప్ప, కిరణ్, మల్లికార్జున, హరీష్ గౌడ్, జయరాములు, రాజు, గోపి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో వినాయక చవితి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలోస్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర భాద్రపద శుక్ల చవితి బుధవారం నుండి శుక్రవారం వరకు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమం వివరాలు 27వ తేదీ బుధవారం ఉదయం ఏడు గంటలకు సుప్రభాత సేవ 10 గంటలకు పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగాలు, సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి దివ్య దర్శనం, మహా మంగళహారతి, రాత్రి 9 గంటల నుండి భజన కార్యక్రమం 28వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం, 29 శుక్రవారం ఉదయం 9గంటల నుండి పంచామృతాభిషేకం తీర్థప్రసాద వినియోగం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన ప్రసాద వితరణ, మధ్యాహ్నం 2.30 నిమిషాలకు లడ్డూ వేలంపాట సాయంత్రం నాలుగు గంటల నుండి గణపతి శోభ యాత్ర నిమజ్జనం నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారి పూజా కార్యక్రమం పాల్గొని స్వామివారి కృపకు పాత్ర కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రైలు కిందపడి 15గొర్రెలు మృతి

### కన్నీరు మున్నీరయిన కాపరి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నారాయణపురం గేటు వద్ద మంగళవారం ప్రమాదవశాత్తు రైలు కింద పడి, ఎర్రంపల్లి గ్రామానికి చెందిన కాపరి రాజశేఖర్ కు సంబంధించిన 15 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెల మంద ట్రాక్ దాటుతున్న సమయంలో రైలు వేగంగా వచ్చి గొర్రెల మందని ఢీకొనింది. ఈ ప్రమాదంలో కాపరికి దాదాపుగా 2లక్షలు నష్టం వాటిలినట్లు కాపరి ఆవేదనతో తెలియజేశారు. ఘటన స్థలానికి పోలీసులు వచ్చి దర్యాప్తు చేపట్టారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీలు

### యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచుతాం

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలో యూరియా కొరత లేకుండా స్థానిక రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచుతామని ఏవో హెచ్ పెన్నయ్య తెలిపారు. మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో ఎరువుల దుకాణాల్లో ఏవో హెచ్ . పెన్నయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీరామ్ ట్రేడర్స్, దుర్గ ఎంటర్ప్రైజెస్, మల్లేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని, యూరియా పక్కదారి పడితే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియా అమ్మాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అమ్మాలని దుకాణదారులకు తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

### డిజెలకు ఎటువంటి అనుమతులు ఉండదు - సిఐ నీలకంఠేశ్వర్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాల్సిందిగా కళ్యాణదుర్గం రూరల్ సిఐ నీలకంఠేశ్వర్ తెలిపారు. వినాయక చవితి సందర్బంగా అయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను యావన్మది ప్రజలు భక్తి శ్రద్దలతో, సామరస్యంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిం దిగా అయన కోరారు. నియోజకవర్గంలోని పరిధిలోని అన్ని మండలంలోని, పంచాయతీల గ్రామాలలో జరుపుకునే శ్రీ వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవంచనియా సంఘటనలకు ఆస్కారం లేకుండా, పోలీస్ శాఖ వారి నీయమ నిబంధనలు మేరకు అనుమతులు పొంది, ఉత్సవాలను భక్తి పూర్వకంగా జరుపుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే చోట గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోకూడదన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు విద్యుత్, ఫైర్, పోలీస్ శాఖల వారి అనుమతులు కరాఖండితం గా ఉండాలన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే డిజె సౌండ్స్ లకు ఎలాంటి అనుమతి ఉండదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైన పొరపాటున అవాంఛనీయ సంఘటనలు జరిగితే మాత్రం గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి పొందిన వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులపై శాఖ పరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. పోలీసు వారి అనుమతులు పొందెందుకు ఎలాంటి రుసుం చెల్లించే అవసరం లేదని సిఐ వివరించారు. ఏది ఏమైనను సంవత్సరానికి ఒక సారి జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఎంతో సంతోషాలతో నిర్వహించుకోవాల్సిందిగా రూరల్ సిఐ నీలకంఠేశ్వర్ కోరారు.



## పచ్చదనం పెంచాలి...

### వినాయక చవితి పచ్చదనంతో జరుపుకోవాలి

### డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ దీపా

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : జిల్లా అటవీ శాఖ అధికారి డి ఎఫ్ ఓ విగ్నేష్ అప్పారావు ఐ ఎఫ్ ఎస్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంగళవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు బస్టాండ్ వద్ద మొక్కల పంపనీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ దీపా మాట్లాడుతూ వినాయక చవితి పచ్చదనంతో జరుపుకోవాలని చిన్నవడుగూరు,పెద్దవడుగూరు గ్రామాల్లో మొక్కలను ఉచితంగా పంపిణీ చేపట్టడం జరిగింది జిల్లాలో 14 నర్సరీలలో 26 లక్షల పైగా మొక్కలకు పైగా మొక్కలను పెంచడం జరిగిందన్నారు. ఒక పట్టాదారు పాస్ బుక్ కు 100 మొక్కలను ఉచితంగా అటవీశాఖ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చదనం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విస్తారంగా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వృక్షాలుగా మలిచేందుకు కృషి చేయాలని కోరారు. అడవుల సంరక్షణకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేశారు. అడవులలో చెట్లను నరకడం నేరమని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా చెట్లను నరికితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

# అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తజనసందోహం

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించి, తమ మొక్కులు తీర్చుకున్నారు. దుగ్గిలమ్మ జాతర సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, ఆకుపూజ నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ధూపదీపనైవేద్యాలతో పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండే కాకుండా కర్నాటక నుండి కూడా భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు. చిన్నారులు వేపాకు మండలాలలు ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మరికొంతమంది జంతుబలులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మారెమ్మ, దుగ్గిలమ్మ జాతరతో పాటు వినాయక చవితి కలిసి రావడంతో పట్టణంలోని పాతబస్టాండ్, బళ్లారి రోడ్డు, మార్కెట్ రోడ్డు వ్యాపారాలతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**నేడు సిరిమానోత్సవం:** దుగ్గిలమ్మ, మారెమ్మ జాతర అనంతరం నిర్వహించే సిరిమానోత్సవం పట్టణంలోని కోట ఏరియా మారెమ్మ, ఓబుళాపురం రోడ్డులోని కొల్హాపురమ్మ, పైతోటలోని గాలి మారెమ్మ దేవాలయాల ఆవరణలో నేటి(బుధవారం) సాయంత్రం నిర్వహించనున్నట్లు ఆయా దేవాలయల కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పాల్గొని సిడిమానోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించాలని కోరారు.

# ఉదిరిపికొండ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

## నివాళులర్పించిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించాడు. విషయం తెలుసుకున్న డ్వామా పిడి సలీం భాష ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య, ఉపాధి సిబ్బంది అందరూ వారి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీం భాష, ఎంపీడీవో కుళ్లాయి స్వామి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి...

## మంత్రి డోల వీరాంజనేయులుకు విన్నవించిన అసోసియేషన్ నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ వి డబ్ల్యూ ఎస్‌జిఈఏ అసోసియేషన్ నాయకులు మంత్రి డోల వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాతృశాఖ కు అనుసంధానం చేయాలని, సర్వేల నుం డి సచివాలయ ఉద్యోగుల ను సహయించాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్ల సమస్యను త్వరగా పరిష్కరించాలని, సీనియర్ అసిస్టెంట్ పెస్కెల్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. మంత్రి డోల వీరాంజనేయులు స్పందిస్తూ.. ఇప్పటికే మా తృశాఖల్లో అనుసంధానం జరుగుతోంది... ప్రమోషన్లు కూడా కల్పిస్తున్నాము అధైర్య పడకండని భరోసా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ వరప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్రరావు, జిల్లా ట్రెజరర్ మహేష్, రూరల్ వెల్ఫేర్ విభాగం నుండి షణ్ముఖ రెడ్డి, ప్రవీణ్ చౌదరి, కిరణ్ కుమార్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ ఎంపిక విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, శాప్ చైర్మన్ అనిమిని, రవినాయుడు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి సమావేశంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో జిల్లా తెలుగుదేశం పార్టీ కమిటీ ఎన్నిక కోసం జరిగిన సమావేశంలో జిల్లా సహచర ఎంపీ, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొని నూతన కమిటీ ఎంపికపై నియోజకవర్గాల వారిగా ఆశావాహుల నుంచి బయోడేటా, పార్టీకి పనిచేసిన వివరాలు సేకరించి తుది నిర్ణయం త్రిసభ్య కమిటీతో పాటు ఎమ్మెల్యేల సమక్షంలో కమిటీని ఎంపిక చేయనున్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో సత్తా చాటిన గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పులిబాబు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: ఇటీవల రెండు రోజుల క్రితం గుంటూరు జిల్లా పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని సరస్వతి విద్యాలయంలో ఆరవ ఏపీ రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ పోటీలలో 5 విభాగాల్లో 23 జిల్లాల నుంచి 550మంది యోగా అథ్లెట్స్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో కానిస్టేబుల్ పులిబాబు ద్వితియ స్థానంలో కైవసం చేసుకున్నాడు. ఉద్యాన వర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకొని గుంతకల్ సబ్ డివిజన్ పోలీసులకు పేరు ప్రతిష్టలు తెచ్చిన కానిస్టేబుల్ పులిబాబును గుంతకల్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్, గుంతకల్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ మనోహర్ మరియు వారి సిబ్బంది కలిసి డియస్పీ కార్యాలయంలో పులిబాబును సన్మానం చేసి అభినందించినారు.

# మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ లు పంపిణీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మంగళవారం మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా భాష్యం ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అనురాగ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు విద్యార్థినీ, విద్యార్థుల చేతుల మీదుగా పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులు పిల్లల చేతుల మీదుగా తీసుకోవడం, ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించాలని, అక్కడ ఉన్నటువంటి కొందరు వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. పంపిణీ చేసినటువంటి పండ్లు, బిస్కెట్లు, చాలా సంతోషంగా తీసుకోవడం జరిగింది. భాష్యం విద్యార్థులను వృద్ధులు అభినందించారు. తర్వాత అమృత వర్షిని బాల కళ్యాణ ఆశ్రమము నందు కూడా సుమారుగా 30మంది విద్యార్థులకు భాష్యం పిల్లల చేతుల మీదుగా బిస్కెట్లు, పండ్లు, బ్రెడ్, పంపిణీ చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి యాజమాన్యం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వినూత్న కార్యక్రమాలు చేయాలని కోరారు. భాష్యం ఉన్నత పాఠశాల ఆవరణంలో సెమీ గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం వినాయకుని ఉత్సవానికి ఘనంగా అమృత అభిషేకాలు నిర్వహించి, గజమాలతో పూజించారు. వినాయకునికి పండ్లు, నైవేద్యాలు, అన్ని సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఇందులో స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ భార్గవి, అలాగే జ్యోత్స్న, సతీష్, కృష్ణమూర్తి, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్

## వారి నుండి రూ.13300 స్వాధీనం - ఎస్సై నరేంద్ర కుమార్



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రూ.13300ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు. ఎస్సై నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్, రూరల్ సీఐ నీలకంటేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం పేకాట ఆడుతున్న స్థావరాలను తనిఖీ చేయగా బ్రహ్మసముద్రం చివరిలో వడ్డే శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, బ్రహ్మయ్య పేకాట ఆడుతుండగా వీరిని పట్టుకొని, వీరి వద్ద 13300 నగదును స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

# బెలుగుప్పలో ఘనంగా గౌరసంద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద బహుళ తదియ మంగళవారం బెలుగుప్ప గ్రామం నందు కొలువుదీరిన తల్లి సకల సంపత్ప్రదాయిని అయిన శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవత ఆలయంలో వార్షిక పూజోత్సవ ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు ధ్వజ రోహణం పూజార్లచే నిర్వహించారు. అనంతరం 8:15 కు శ్రీ మారెమ్మ దేవతకు అభిషేకం, అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలు, 8:45 నుండి కండోల స్వీకారం ( మెరివణి బుట్టను తెచ్చుట) నిర్వహించారు. (శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి వడ్డీ బియ్యం భక్తుల నడుమ ఉరులు వాయిస్తూ తీసుకోరాడం జరిగింది. అనంతరం ఒడిబియ్యం సమర్పణ అయిన తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకారము చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు తర్వాత మహా మంగళహారతి నిర్వహించారు. 11గంటల నుండి పురవీధుల గుండా అమ్మవారి ప్రభ ను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం ఒక గంట నుండి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన అనంతరం మంగళహారతి నిర్వహించారు. రాత్రి 8:30 నుండి భజన కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి ఉపాసకులు, భవాని దీక్షాపరులు, అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జగజ్జనని మారెమ్మ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటికీటలాడింది.

# వృక్షో రక్షతి రక్షిత అనే నినాదాన్ని పుణికి పుచ్చుకుని చెన్నంపల్లి పంచాయతీలో పచ్చదనం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామ పంచాయతీలో నవ నందనవనం పేరుతో చెన్నంపల్లి, అచ్చంపల్లి గ్రామాలలో సుందరీ కరణ చేయడానికి కోసం 15 రకాలు కల్గిన 500 మొక్కలను, సుమారుగా రూ.95000లను వెచ్చించి ఆర్డర్ చేశామని చెన్నంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోకా ముత్యాలమ్మ తనయుడు కోకా రమేష్ తెలిపారు. వృక్షో రక్షతి రక్షిత: అనే నినాదాన్ని పుణికి పుచ్చుకుని చెన్నంపల్లి పంచాయతీలో పచ్చదనం పెంపొందించేందుకు పార్టీలకతీతంగా యువత బాధ్యతగా తీసుకుని ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అలాగే రాజమండ్రి నుండి ఈ మొక్కలను తెప్పిస్తున్నామని ఆయన చెప్పారు.

# అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామిని కోరిన శింగనమల ఎమ్మెల్యే



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా టీడీపీ పార్లమెంటు కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని ఎస్సి ల సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే ఎస్సి విద్యార్థుల వసతి గృహాలలో అదనంగా కొత్త భవనాలు ఏర్పాటు,మౌలిక సదుపాయాల కోసం నిధులు ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి కి మంత్రి వీరంజనేయ స్వామి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఎరువుల, మందు దుకాణాలు తనిఖీ

### ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా..



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రం లోని కూడేరు యందు మంగళవారం ఎరువుల మందుల దుకాణాలను అకస్మితంగా తనిఖీ చేపట్టారు, అనంతపురం జిల్లా కలెక్టర్ఆదేశాలు మేరకు మండల ఇంచార్జ్ తహసీల్దార్ మహబూబ్ బాషా, మండల వ్యయసాయ అధికారి శుభకర్ కలిసి శ్రీలక్ష్మి నరసింహ ఫర్టిలైజర్ షాప్,శ్రీ శ్రీనివాసఫర్టిలైజర్ షాప్,లను ఆకస్మిక తనిఖీ చేసారు, ఈ పి ఓ ఎస్ మెషిన్ ఆన్లైన్ కు వారికి వచ్చిన ఇన్వాయిస్లను పరిశీలించడం జరిగినది,ఎరువులు కొరత ఉన్నట్లు రైతులకు లేనిపోని అపోహాలుసృష్టించ వద్దని ఎరువుల దుకాణాల యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి - ఎస్సై రాంభూపాల్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళు /మంటపాలు ఏర్పాటు, గణేష్ ప్రతిమల తరలింపు, ప్రతిష్ట మరియు వేడుకల నిర్వహణ సందర్భంగా ఉత్సవ కమిటీల నిర్వాహకులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ ఎస్సై రాంభూపాల్ మంగళవారం సలహాలు సూచనలు చేశారు. గణేష్ మంటపాలకు కర్రలు, ఇనుప పైపులు, రేకులను నాణ్యమైన వాటిని వినియోగించి పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల గాలి, దుమారం వచ్చినప్పుడు మంటపానికి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా సురక్షితంగా ఉంటుందన్నారు. గణనాథుడి మంటపాల నిర్మాణ పనులు సంబంధిత నిపుణులకు అప్పగించి ఏర్పాటు చేసుకుంటే సేఫ్టీగా ఉంటుంది. విద్యుత్ పనులు సొంతంగా చేయొద్దు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. పందిళ్లు లేదా మంటపాలలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యుత్ వైర్లు మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి. గణనాథుడి ప్రతిమ వద్ద దీపాలు వెలగిస్తుండటాన్ని దృష్టిలో ఉంచుకుని దానికి దగ్గర్లో అగ్గికి అంటుకునే స్వభావం కల్గిన వస్త్రాలు, పూలదండలు, అలంకరణ మరియు పూజా సామాగ్రి, పెట్రోలు, కిరోసిన్ లాంటివి ఉంచరాదు. చిన్నారులకు అందేలా వైర్లను ఏర్పాటు చేయోద్దు. మంటపాల వద్ద టపాకాయలు, మందుగుండు సామాగ్రి ఉంచొద్దు

**విగ్రహాలు తరలింపులో జాగ్రత్తలు :** ట్రాఫిక్ అధికంగా ఉండే సమయాలు మరియూ అర్ధరాత్రి వేళ విగ్రహాలు తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. నిపుణులైన డ్రైవర్లనే ఎంచుకోండి. చిన్న వాహనాలు, ఆటోలలో పెద్ద ప్రతిమలు తీసుకెళ్లకండి. వినాయక పందిళు లేదా విగ్రహాలను రోడ్డుపైన ఏర్పాటు చేయరాదు. బ్యానర్లు లేదా ఫ్లెక్సీలు రాకపోకలకు అంతరాయంగా రోడ్లపై ఉంచకూడదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచా వాడకూడదన్నారు.




## టీడీపీ జిల్లా అధ్యక్షుని రేసులో అర్బన్ బ్యాంక్ చైర్మన్, నవతరం నాయకుడు జే ఎల్ మురళీదర్

### సీనియారిటీకి.. సిన్సియార్టీకి కేరాఫ్ జేఎల్

### కలసిరానున్న బలిజ సామాజిక వర్గం..

### బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లోనూ ఆదరణ.. సత్సంబంధాలు

### అందరివాడుగా దేశం పార్టీలో గుర్తింపు...

**తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్ట్ ఇచ్చిన నేపథ్యంలో అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షునిగా ఎవరిని నియమిస్తారన్న చర్చ ఆ పార్టీ వర్గాల్లో జోరుగా జరుగుతోంది. అయితే.. పలువురు ఆశావహులు టిడిపి జిల్లా అధ్యక్షుని పదవిని ఆశిస్తున్నప్పటికీ అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేయల్ మురళీధర్ కు ఆ ఎడ్జ్ ఉన్నట్లు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అందుకు కారణమూ లేకపోలేదు. తెలుగుదేశం పార్టీలో సీనియార్టీకి.. సిన్సియార్టీకి కేరాఫ్ గా నిలుస్తున్న జేఎల్ సమర్థవంతమైన, నవతరం నాయకుడిగా ఎప్పుడో గుర్తింపు పొందారు. బలిజ సామాజిక వర్గం ఆయనకు కలిసి రావడంతో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లో ఆయనకు ఆదరణ, సత్సంబంధాలు ఉండడం కలిసొచ్చే అంశం. అందరివాడుగా పేరొందిన జేఎల్ మురళిద్ధర్ ప్రస్థానాన్ని ఓసారి నేటి దినపత్రిక సూర్య ది లీడర్ కాలమ్స్ లో చూద్దాం.**

అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో బలిజ కులానికి చెందిన దాదాపు నాలుగు లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి నేటి వరకు మెజారిటీ బలిజలు తెలుగుదేశం పార్టీతో కొనసాగుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో బలిజలకు రాష్ట్రస్థాయిలో కానీ జిల్లా స్థాయిలో కానీ ఎటువంటి పదవులు సరైన సామాజిక వర్గ సమీకరణలో చోటు లభించలేదు. గత పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో ఏ ఒక్కరికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లలో బలిజలకు అవకాశం కల్పించలేదు. రాష్ట్ర ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నవ, యువ నేతలకు సారధి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బలిజలకు న్యాయం చేస్తారని, జిల్లా అధ్యక్ష పదవి జె.ఎల్. మురళీధర్ కి ఇచ్చినట్టయితే గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తూ, కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ ,తెలుగుదేశం పార్టీకి వన్నెతెచ్చేలా పని చేస్తారని కార్యకర్తల నమ్మకం.

### వైసిపి హయాంలోనే టిడిపి బావుట ఎగరవేసిన ఏకైక అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి..

2022 సంవత్సరం వైయస్సార్ పార్టీ బలంగా ఉన్న సమయంలో ఈ రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో గెలిచిన తెలుగుదేశం పార్టీ ఏకైక చైర్మన్ జె.ఎల్.మురళీధర్ ఖ్యాతి గడించారు. తన విద్యాభ్యాసం నుంచే నాయకత్వ లక్షణాలను ప్రస్ఫుటం చేస్తూ పదవ తరగతి లో స్కూల్ పీపుల్ లీడర్ గా, ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో కాలేజ్ సెక్రటరీగా, సీనియర్ ఇంటర్మీడియట్ లో కాలేజ్ చైర్మన్గా, ఆ తర్వాత డిగ్రీ లో ఆర్ట్స్ కాలేజీ జాయింట్ సెక్రటరీగా గెలుపొందారు. 2005 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మూడవ డివిజన్ కార్పొరేటర్ గా విజయం సాధించారు. 2007లో జిల్లా ప్రణాళిక సంఘం సభ్యునిగా పోటీ చేసి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ కి జరిగిన ఎన్నికల్లో అత్యద్భుత విజయం సాధించి జిల్లా ప్రణాళిక సంఘ సభ్యులుగా, ఈ జిల్లా అభివృద్ధి కోసం పనిచేశారు. 2015 వ సంవత్సరంలో అప్పటి టౌన్ బ్యాంకుకు అధ్యక్షుడిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.

### ఓటమి ఎరగని ప్రస్థానం మురళి సొంతం..

విద్యార్థి దశ నుంచి నేటి వరకు జరిగిన ప్రతి ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా విజయం సాధించిన వ్యక్తి కూడా జే.ఎల్.మురళీధర్. అనంతపురం అర్బన్ బ్యాంకు ఐదు కోట్ల నుంచి 927 కోట్ల టర్నోవర్ కి తీసుకెళ్లి పేదా, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు దళితులకు చెందిన చిన్న చిన్న వ్యాపార సంస్థలకు, తోపుడుబండ్లకు, టీ కొట్లకు, బజ్జీలు వేసుకునే వారికి చెప్పులు కుట్టుకునే వారికి సైతం రుణాలు ఇచ్చి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడ్డాడు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలవడానికి అనంతపురం అర్బన్ లో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి జే.ఎల్. మురళీధర్.

### ప్రతిపక్షంలో పోరాటాలు 12 కేసులు నమోదు..

ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ సుమారు 12 కేసుల్ని ఎదుర్కొని నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగుతూ.. తెలుగుదేశం పార్టీకి ఒక నిబద్ధత కలిగిన సైనికుడిగా తన అలుపెరగని పోరాటాన్ని చేస్తున్నటువంటి వ్యక్తి జె.ఎల్.మురళీధర్.

### ఎక్కడ ఎన్నికలు జరిగినా.. టిడిపి విజయం కోసమే



- తెలుగుదేశం పార్టీకి ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆ ఎన్నికల్లో ముందు బాగాన నిలుస్తూ.. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో నుంచి పెనుగొండలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు అయితేనేం, తిరుపతిలో జరిగినటువంటి ఉప ఎన్నికల్లో తన పాత్రను పోషించారు.
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సుమారు మూడు సంవత్సరాలు పొద్దుటూరు అబ్జర్వర్ గా పని చేశారు ప్రస్తుతం మైదుకూరు అబ్జర్వర్ గా పని చేస్తున్నారు.
- నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు కలిగి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించే జె.ఎల్.మురళీధర్ కి జిల్లా అధ్యక్ష పదవి వరిస్తుందని అనంతపురం జిల్లాలో ఉన్న మెజారిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

### అందరివాడు జె ఎల్ కు అవకాశం కల్పిస్తే..

నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేస్తూ ప్రజలలో మమేకమై బలిజ, బడుగు బలహీన వర్గాలు దళితులు ముస్లిం, మైనారిటీలతో నిత్యం సంబంధాలు కలిగిన జే.ఎల్.మురళీధర్ కి తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్ష స్థానం వరించినట్లయితే, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తూ, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీని పటిష్టపరుస్తారని నమ్మకం తెలుగుదేశం పార్టీ నాయకులలో, కార్యకర్తలలో ఉంది.

అనంతపురం
మేజర్ న్యూస్ ప్రతినిధి





# ఉద్యాన పంటలను విస్తృతంగా సాగు చేయండి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

### కీరదోస పంట, షెడ్ నెట్ హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తనకల్లు,మేజర్ న్యూస్ :** రైతులు ఉద్యాన పం టలు విస్తృతంగా సా గు చేయడం వల్ల అధిక లాభాలు పొంద చ్చని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సి ఆర్ పల్లి గ్రామంలో రైతు విజయ కుమార్ రెడ్డి పండించిన కీర దోస పంట సెడ్ నెట్ హౌస్ ను మంగళ వారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పరిశీ లించారు. రైతులు, ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్ లను పంటల వివరాన్ని అడిగి తెలుసు కున్నారు. రైతులు పంటలను తరచూ పరిశీలించి సలహాలు సూచనలు అందిం చాలన్నారు. అదిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచిం చారు. అనంతరం మండల కేంద్రంలోని చౌడేశ్వరి రైతు ఉత్ప త్తిదారుల సంఘం గోడౌన్ పరిశీలించి రైతులకు ఉపయోగ పడేలా వీటిని మల్చాలని సూచిం చారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలో లేబరేటరీ ఎక్రే ఆప రేషన్ థియేటర్ రూములను, వార్డు లను ఆరోగ్యశ్రీ కౌంటర్ ను నిర్మించినములో ఉన్న నూతన భవనాలను, ఆసుపత్రి ఆవరణంలో గల ఆక్సిజన్ ప్లాంట్ ను పరిశీలించారు. ఆసుపత్రికి ఎక్కువ మంది పేషెంట్లు ఏ సమస్యతో వస్తు న్నారు. వాళ్లకు కావా ల్సిన రక్త పరీక్షలు, మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా హాస్పిటల్లో ఏ రకమైన వైద్య సేవలు అందిస్తు న్నారు. ఎంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి వైద్యం తీసు కుంటున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కేంద్రం ఎన్ని కేసు నమోదు అయ్యా యని సూపరింటెంట్ విజయబాబును వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఓపీలు చికిత్స పొందుతున్న వృద్ధురాలతో నీ ఆరోగ్యం కుదుటప డిందా అని అడిగారు పనితీరు విచారించారు.

బంధువులు ఇక్కడ ఎవరున్నా చూసుకునేందుకు ఉన్నారా అని అడి గారు. ఆసుపత్రి ఆవరణంలో కూర్చున్న ఒక వ్యక్తితో నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు ఎందుకు వచ్చావు? మీ సమస్య ఏమిటి అని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ డాక్టర్ బాగా చూస్తు న్నారా అని అడిగారు. డాక్టర్లకు, వైద్య సిబ్బం దికి పలు సూచనలు సలహాలు అన్ని ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నరస య్య, ఉద్యాన శాఖ డీడీ చంద్రశేఖర్, సూపరింటెంట్ డాక్టర్ విజయ భాస్కర్ నాయక్, ఆర్ఐ అశోక్, డిపిఎం రామ్మోహన్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు సరోజమ్మ, ఏపీఎం జయంతి, ఎఫ్ఈఓ ఏపీఎం రమణప్ప పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసీల్దార్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎరువుల దుకాణాల యజ మానులు రైతులకు ఎరువులు అధిక ధర లకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్ప వని తహసి ల్దార్ రంగ నాయకులు, వ్యవ సాయ శాఖ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. మంగళ వారం మండలంలోని రెడ్డిపల్లి, నల్ల మాడ గ్రామాలలో ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం నిబంధనల ప్రకారం రైతులకు అధిక ధరలకు ఎరు వుల వారి పైన ఫిర్యా దు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపడతా మన్నారు. ఎరువులు కొరత సృష్టించకుండా రైతులకు నిత్యం అందుబాటులో ఉండి ఎరువులు అందిం చాలన్నారు. సూచిక బోర్డులలో ఎప్పటి కప్పుడు ధరలు ప్రక టన బోర్డులో కచ్చి తంగా నమోదు చేసి రైతులకు తెలిసే విధంగా సూచించా లని కోరారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కదిరిలో వినాయక చవితి సందడి

▸▸ మొదటి పేజీ తరువాయి



అలాగే ఇళ్లలో పూజలు నిర్వహించుకునేం దుకు చిన్నచిన్న వినాయక విగ్రహ ప్రతిమలను పట్టణవాసులు కొనుగోలు చేయడం జరిగింది. పట్టణంలోని కేవలం దేవలం బజార్, చౌక్, జీవి మాను కూడలి, వేమారెడ్డి కూడలి లకు మండలాల ప్రజలు పెద్ద ఎత్తున రావ డంతో ఆయా ప్రాంతాలు నిండి పోయాయి. ముఖ్యంగా వినాయకుడి చతుర్థి సందర్భంగా అరటి పిలకలు, ఎలక్కాయలు, చెరుకు గడలు, పిండి పూత, మామిడాకులు, పండ్లు, పూలు తది తరాలను స్వామి వారి కి నైవేద్యంగా ఉంచి పూజలు నిర్వహి స్తారు. వీటి కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనుగోలుదారులతో దుకాణాలు సైతం రద్దీగా మారిపో యాయి. ధరలు విపరీతంగా ఉన్నా కూడా పండుగ సందర్భంగా తప్ప నిసరిగా కొనుగోలు చేస్తున్నామని పలువురు పట్టణ వాసులు తెలిపారు.

## ఉచితంగా మట్టి వినాయక విగ్రహ ప్రతిమలు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్ :** వినా యక చవితి పండుగ అన గానే మన కు గుర్తుకు వచ్చే ది ప్రకృతి అందు కే ప్రకృతిలో లభించే 21 రకాల పత్రులను పూజకు వినియోగించడం జరుగుతుంది. సనాతన ధర్మంలో ప్రకృతికి మూల పురుషు డు అంటూ మన పురాణాలు చెబుతున్నాయి. హిందువుల ప్రధాన పండుగల్లో "వినాయక చవితి" ప్రధానమైనది. అందుకే ప్రకృతికి నష్టం కలిగించకుండా చెరువుల్లో , కుంటల్లో లభించే బంకమట్టితో చేసిన వినాయక ప్రతి మల వల్ల పర్యా వరణాన్ని పరిరక్షించు కున్న వాళ్ళమే కాకుండా ఆ వృత్తిపై ఆధార పడిన వారిని, నీటిలో జీవించే జల చరాలను కూడా రక్షిం చుకున్న వాళ్ళం అవుతాం. అందులో భాగంగానే మంగళ వారం తిరుపాల్ హోటల్, తన్విక్ మొబైల్స్ వారి ఆధ్వ ర్యంలో పట్టణంలో "ఉచిత మట్టి వినా యకులను" పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ వినా యక చవితి పండు గను ఎటువంటి అర మరికలు లేకుండా అత్యంత వైభవంగా జరుపుకోవాలని అదే విధంగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వా మ్యులు అవ్వాలని ఇంతటి మంచి కార్యక్రమం నిర్వ హించిన తిరుపాల్ కుటుంబానికి శ్రీ ఖాద్రీ నృసింహ సేవా సమితి తరపున తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత మట్టి వినాయక పంపిణీ కార్య క్రమంలో తిరుపాల్ కుటుంబ సభ్యులు సంపత్ లక్ష్మి, అను దీప్, హర్ష తన్వి, శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు లక్ష్మణ కుటాల, కార్తిక్, రాజేంద్ర, హరి ప్రసాద్, లక్ష్మీపతి, కత్తి అరవింద్పాల్గొన్నారు.

## సిఏ విద్యను పూర్తి చేసి పట్టా పొందిన అనుష నాయుడు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలోని దొన్ని కోట పంచాయతీ గూడమేకలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య నాయుడు, అరుణమ్మ దంపతుల కుమార్తె అనూష నాయుడు సీఏ విద్యను పూర్తి చేశారు. దీనితో దోన్నికోట పంచాయతీలో సీఏ విద్యను పూర్తిచేసిన అనూష నాయుడికి పంచాయతీ ప్రజలు ప్రశంసలు కురిపిం చడం జరిగింది. ఐ సి ఏ ఐ బోర్డు బెంగళూరు నందు సిఏ కోర్సును పూర్తి చేసినట్లు ఆర్ పేర్కొన్నారు. మంగళవారం బెంగళూరు నందు సిఏ విద్యార్థిని అనుష నాయుడికి కాన్వకేషన్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. అలాగే సీఏ విద్య పూర్తి చేయ డంపై కదిరి ప్రాంతం లోని పాల ఏ కరి సంఘ నాయకులు కులస్తులు అభినందనలు తెలియజేశారు.

## మట్టి గణపతులను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన పాఠశాల ఉపాధ్యాయులు..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండు మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యా యురాలు సుకన్య మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు అనంతరం మట్టి గణపతి విగ్రహాల ప్రాధాన్యత గురించి వివరిస్తూ..మట్టి విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చుని తెలియజేశారు మరియు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా కాలుష్యం తో పాటు అనేక రకాల అనర్థాలు జరుగుతాయని తెలియజేశారు. తదనం తరం మట్టితో విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమ తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుకన్యతో పాటు ఎన్,జి,సి కోఆర్డినేటర్ చంద్రమోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాలను మంగళవారం తాసిల్దార్ హసీనా బేగం, సర్కిల్ ఇన్స్పెక్టర్ నగేష్ బాబు మరియు వ్యవసాయ అధికారి తిమ్మప్ప సంయుక్తంగా ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో ఎరువుల నిల్వ, రిజిస్టర్లను వారు పరిశీలించారు. ఎరువుల కొన్న రైతులకు బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దుకాణదారులను అధికారులు హెచ్చరించారు. ఎరువుల నిల్వలను యజమానులు స్టాకు బోర్డు నందు ప్రదర్శించాలని తద్వారా దుకాణంలో ఏఏ ఎరువులు అందుబాటులో ఉన్నాయో రైతులకు తెలుస్తుందని అధికారులు దుకాణాల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా బేగం, పట్టణ సిఐ నగేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి నూరవ జయంతిలోపు పనులు పూర్తి కావాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** నవంబర్లో జరగనున్న శ్రీ సత్యసాయి నూరువ జయంతి సందర్భంగా జాతీయ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం జాతీయ రహదారి పనులను పుట్టపర్తి నుండి కోడూరు వరకు జరుగు రహదారి పనులను పరిశీలించారు. తొలుత పుట్టపర్తి మండలం గంటల మారెమ్మ గుడి వద్ద రివిట్మెంట్, గువ్వల గుట్టపల్లి వద్ద , గుట్టలను తొలిచే పనులు, గుమ్మయగారి పల్లి, ఫ్లైఓవర్ పనులు, బూడిది గడ్డపల్లి వద్ద కాజు వే నిర్మాణ పనులు పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న వారిని పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ నెలాఖరుకు గుమ్మయిగారి పల్లి బైపాస్ మినహా మిగిలిన పనులు పూర్తి కావాలని కాంట్రాక్టర్ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. సత్యసాయిబాబా నూరవ జయంతికి వచ్చు వీఐపీలకు వీవీఐపీలకు ఎలాంటి ఆటంకము కలగకుండా, జాతీయ రహదారి పనులను 90 శాతం మేర పూర్తిచేయాలని సూచించారు. ఈ ఈ సందర్భంగా జాతీయ రహదారి డి.ఈ గిడ్డయ్య, జేఈ కావ్య, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అవాంఛనీయ సంఘటన జరగ కుండా కమిటీ సభ్యులు చూసుకోవాలి



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మంగళవారం మండల వ్యాప్తంగా గ్రామస్తుల వినాయక చవితి కమిటీ సభ్యు లకు సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ మండ పాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులుదని స్థానిక ఎస్సై నరసింహుడు సూచించారు. ఎస్ ఐ నరసింహుడు మాట్లా డుతూ మండపాల వద్ద గొడవలు చోటు చేసుకున్న పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదేనని హెచ్చ రించారు. ప్రతి గ్రామంలో వినాయక చవితి నిమ జ్జనం ప్రశాంతమైన వాతావరణంతో జరుపుకోవా లన్నారు. సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం అంటే కుటుంబానికే రక్షణ కవచం

**ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ఆదుకునే పార్టీ టిడిపి.. పరిటాల సునీత**

**ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు 15 లక్షల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**

**మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే సునీత**



**చెన్నేకొత్తపల్లి :( మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇటీవల వివిధ కారణాలతో ప్రమాదవశాత్తు మరణించిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం అందించారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన అరుణ, అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లికి చెందిన పూజారి వంశీకృష్ణ, కనగానపల్లి మండలం దాదులూరుకు చెందిన గోనుగుంట్ల సుబ్బమ్మ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉండేవారు. ఇటీవల వారు వివిధ ప్రమాదాలలో మరణించారు. వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఐదు లక్షల ప్రమాద బీమా వర్తించే అవకాశం ఉందని స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పార్టీ కార్యాలయానికి ఈ అంశాన్ని తెలియజేశారు. ఒక కుటుంబానికి 5 లక్షల బీమా మంజూరు అయినట్లు పార్టీ నుంచి మంజూరు పత్రాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఈ మూడు కుటుంబాల వారికి బీమాకు సంబంధించిన పత్రాలు అందజేశారు. మొత్తం 15 లక్షల రూపాయలు ఈ మూడు కుటుంబాలకు వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. కార్యకర్తల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కేవలం 100 రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నవారికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఒక కార్యకర్తకు ఈ స్థాయిలో అండగా ఉండే పార్టీ దేశంలో మరెక్కడా లేదన్నారు. కార్యకర్తల గురించి ఇంతగా పరితపిస్తున్న అధినేత చంద్రబాబు, నారా లోకేష్ కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడీ న్యూట్రిషన్ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**- సూపర్ వైజార్ మంజుల**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన (సాక్ష్యం ) న్యూట్రిషన్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతులకు ఆర్గానిక్ కూరగాయలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడీఎస్ సూపర్ వైజార్ మంజుల తెలిపారు. గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి బిసి కాలనీ అంగన్వాడీ కేంద్రన్ని ( సాక్ష్యం ) న్యూట్రిషన్ అంగన్వాడీ కేంద్రంగా ఐసిడిఎస్ జిల్లా ఉన్నత అధికారులు మార్చడం జరిగిందని సూపర్ మంజుల విజయమ్మ తెలిపారు. అందులో భాగంగా అంగన్వాడీ వాడి చుట్టూ పరిశుభ్రత కోసం పిచ్చి మొక్కలు తొలగించి హద్దులు ఏర్పాటు కోసం సర్వేర్ తాతయ్య ద్వారా అంగన్వాడీ వాడి చుట్టురా మంగళవారం నాడు కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సూపర్ వైజార్ మంజుల అంగన్వాడీ టీచర్ విజయమ్మ మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ కోసం కంచె (మేష్ ) ఏర్పాటు చేసుకొని అందులో ఇతరులు



ఎవరు ప్రవేశించకుండా తాగు జాగ్రత్తలు తీసుకొని అంగన్వాడీ కాళీ స్థలంలో ఆర్గానిక్ పద్దతిలో కూరగాయలు పంటలు ఏర్పాటు చేసుకుని వాటిని సంరక్షణ చేసి వాటి ద్వారా పండించే కూరగాయలతో అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు గర్భవతులకు బాలింతాలకు వంట వండి పెట్టాలని వాటి ద్వారా చిన్నారులకు గర్భవతులకు బాలింతాలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూపర్ మంజుల తెలిపారు న్యూట్రిషన్ అంగన్వాడీ కేంద్రానికి గ్రామస్తులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల ప్రజలు చట్ట పరిధిలోనే జీవించాలి

**- రూరల్ ఎస్సై శ్రీనివాసులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో నివసించే ప్రజలు చట్టపరిధిలోనే జీవించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రేగాటిపల్లి సుబ్బారావు పేట, తుమ్మల గ్రామాలలో గ్రామసభను ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఐక్యమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. విగ్రహ మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులకు వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని వారు తెలిపారు. సచివాలయ మహిళా పోలీసులు ప్రతి గ్రామములో వినాయక చవితి పండుగ సజావుగా జరిగేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సమాచారాన్ని రూరల్ పోలీస్ స్టేషన్కు అందించాలని తెలిపారు. నిమజ్జనం చేసేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని రిషి విద్యాలయంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో గణేష్ వేడుకలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు గొప్ప ?అనే నాటకమును విద్యార్థులు ప్రదర్శించడం అందరినీ విశేషంగా ఆకట్టుకుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. . అదేవిధంగా పాఠశాలలో మట్టి గణపతుల తయారీ పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ ఘనపరిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. పాఠశాల డీల్ భాస్కర్ రెడ్డి సీఈఓ రవీంద్ర ఏవో రంగారెడ్డి, ఇంచార్జ్ హెడ్మాస్టర్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల హిందూపురంలో తెలుగు భాషా దినోత్సవ వ్యాసరచన పోటీలకు ధర్మవరం పట్టణంలోని సీతారామయ్య జూనియర్ కళాశాల బాలికల విద్యార్థులు తమ ప్రతిభను కనపరచడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలో ధర్మవరం మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను ఆర్. భావన, సి. లహరి, సి. తేజిత విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ ఎంఈఓ గంగప్ప జానపద కలల అకాడమీ అధ్యక్షులు హరినాథ్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమానాలను అందజేశారు. తదుపరి కరేస్పాండెంట్ సీతారామయ్యతో పాటు అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వ్యవసాయ దుకాణాల్లో తహసీల్దర్ భాస్కర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఆర్డివో మహేష్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్టు అయన తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న శ్రీనివాస ఫెర్టిలైజర్స్, ఎస్ వి ఫెర్టిలైజెర్స్ ,తో పాటు పలు దుకాణాలను పరిశిలన చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లోని ఎరువులు, పురుగుమందుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల బస్తాలపై ముద్రించిన ధరలకు, విక్రయిస్తున్న ధరలకు మధ్య తేడాలు ఉన్నాయేమో పరిశీలించారు. అలాగే, దుకాణదారులు పక్కా బిల్లులు ఇస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. రైతులను మోసం చేసే విధంగా కల్తీ ఎరువులు, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు తప్పనిసరిగా ధరల పట్టికను ప్రదర్శించాలని, రైతులకు బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖిలో వ్యవసాయ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు, పార్క్‌కు స్థల పరిశీలన



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, బి.జె.పి. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గంగలకుంట గోపాల్ రెడ్డి తహసిల్దార్ భాస్కర్ రెడ్డి తో కలిసి హిందూ స్మశాన వాటికకు మరియు పార్క్ ఏర్పాటుకు ఉద్దేశించిన స్థలాలను పరిశీలించారు. ఈ పరిశీలన ముఖ్యంగా ప్రజల సౌకర్యార్థం, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా జరుగుతోంది. గోపాల్ రెడ్డి స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో ఈ స్థల పరిశీలన చేపట్టారు. హిందూ స్మశాన వాటికకు అనువైన స్థలం కోసం అన్వేషణ, ముఖ్యంగా సరైన మౌలిక సదుపాయాలు ఉండేలా చూడడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా, మండల కేంద్రంలో పార్కు ఏర్పాటు కోసం ఒక విశాలమైన మరియు అందమైన స్థలాన్ని గుర్తించారు. ఈ పార్క్ ద్వారా పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, వ్యాయామం, మరియు విశ్రాంతి కోసం ఒక మంచి ప్రదేశం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ స్థల పరిశీలన అనంతరం, తహసిల్దార్ భాస్కర్ రెడ్డి ఈ ప్రాంతాల సరిహద్దులను గుర్తించి, తదుపరి చర్యల కోసం నివేదికను తయారు చేయనున్నారు. గోపాల్ రెడ్డి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, తాడిమర్రి మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారుల దాడి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు, ఎస్సై గోపాలుడు, డి సి టి ఓ సురేష్ కుమార్, ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తాప కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండలం కేంద్రంలోని బాలాజీ ఫర్టిలైజర్స్, సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ నందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనంతరం అధికారులు ఈపాస్ నిలువలు, స్టాకు రిజిస్టర్, భౌతిక నిల్వలను పరిశీలించడం జరిగింది. నిల్వలలో వ్యత్యాసం వల్ల రూ. 1,06,300ల విలువగల 3.95 టన్నుల ఎరువుల విక్రయాలు నిలుపుదల చేయడం జరిగింది అని తెలిపారు. గొట్లూరు, పోతుకుంట గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఎరువుల నిలువలు తనిఖీ చేయడం జరిగిందని, రైతులకు సేవ చేయుటలో ప్రత్యేక శ్రద్ధను ఘనపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు రాజశేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుమ్మయ గారి పల్లి క్రాస్ వద్ద నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పరిశీలించారు. సంబంధిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వివరాలను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అడిగి తెలుసుకున్నారు. పురోగతిలో ఉన్న పనులను పరిశీలించారు. అనంతరం పుట్టపర్తి మండలంలోని గువ్వలగుంటపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి డిఈ గిడ్డయ్య, జేఈ కావ్య, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలుగు భాషా దినోత్సవం

**- ముఖ్య అతిథులుగా పొట్లూరి హరికృష్ణ మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ : తెలుగు భాషా అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం - వడ్డి సుధాకర్**



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన హిందూపురంలోని శ్రీ శేఖర్ అకాడమీ నందు తెలుగు భాషా దినోత్సవ ముందస్తు వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జానపద కలళ అకాడమీ తొలి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ, హిందూపురం మునిసిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ పాల్గొని తెలుగు భాష పట్ల అంకితభావంతో పనిచేస్తున్న లేపాక్షి ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ప్రతి ఒక్కరూ తెలుగు భాష అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.లేపాక్షి ఫౌండేషన్ చైర్మన్ వడ్డి సుధాకర్ మాట్లాడుతూ తెలుగు భాష అభ్యున్నతికి అభివృద్ధికి లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలియజేస్తూ కవులకు తెలుగు భాషా పురస్కారాలను, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగప్ప , దుర్గా నవీన్, హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్స్ శ్రీధర్ గౌడ్, మాజీ సైనికులు చలపతి, లేపాక్షి ఫౌండేషన్ సభ్యులు ధనాశి ఉషారాణి, శేఖర్ అకాడమీ చైర్మన్ చంద్రశేఖర్,అశోక్ కుమార్,శశికళ,విజయ్ కుమార్ పలు జిల్లాల కవులు విజేతలు పెద్ద ఎత్తున తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఘన సన్మానం చేశారు.



# లోటస్‌లో విద్యార్థుల వినాయక చవితి వేడుకలు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం లోని కొల్లకుంట వద్ద గల లోటస్ పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రాంగణంలో గణనాథుని మట్టి విగ్రహాన్ని పందిరి వేసి ప్రతిష్టించి విద్యార్థులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు, వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, విఘ్నరాజా వినాయకుడు తమ పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులను అందించాలని ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని పాఠశాల యాజమాన్యం నీలకంఠారెడ్డి, ప్రజిత్ రెడ్డి, ప్రిన్సిపల్ సూర్యనారాయణ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందానికి గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులు పూజించడం ద్వారా పర్యావరణాన్ని కూడా పరిరక్షించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిద్దాం...

**స్వీయ నియంత్రణ - వ్యక్తిగత క్రమశిక్షణతో ట్రెండ్ సెట్ చేద్దాం...**

**నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు ...**

**పెద్దల కన్నా యువతకు ఎక్కువ సహనం ఉండాలి**

**గణేష్ ఉత్సవ కమిటీల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ వి.రత్న**

హిందూపురం మేజర్ న్యూస్: స్వీయ నియంత్రణ- వ్యక్తిగత క్రమశిక్షణతో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రమాద రహితంగా నిర్వహించు కోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు.మంగళవారం ఉదయం హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డులో గల కంచి కామాక్షి కళ్యాణ మండపంలో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. రత్న మాట్లాడుతూ.. హిందూపురం ప్రజలు ఈసారి గణేష్ ఉత్సవాలను మరింత జాగ్రత్తగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ తర్వాత అంతే ఘనంగా గణేష్ వేడుకలు నిర్వహించే సంప్రదాయం హిందూపురంలో ఉందన్నారు.గత ఏడాది హిందూపురంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది పూర్తి ప్రమాద రహితంగా వేడుకలు నిర్వహించి కొత్త ట్రెండ్ సెట్ చేద్దామని వివిధ సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, యువతకు సూచించారు. గణేష్ ఉత్సవాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారన్నారు. అన్ని జిల్లాలకు గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారన్నారు. ట్రాఫిక్ కు అంతరాయాలు కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు ఏర్పాటు చేసిన రోజు నుండి నిమజ్జనం చేసే వరకు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన సలహాలు ఇస్తున్నామన్నారు. ఏడాది గతం కన్నా గణపతి విగ్రహాల పరిమాణాన్ని, డీజే శబ్ద కాలుష్యాన్ని తగ్గించాలని ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిర్ణయించడం అభినందనీయ మని ఎస్పీ పేర్కొన్నారు. డీజేల శబ్ద స్థాయి తగ్గించడం వల్ల ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా విగ్రహాలు ఏర్పాటు తదితర వాటికి అనుమతులు పొందాలన్నారు. భక్తి భావంతో జరుపుకునే వినాయక వేడుకలను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తేనే విజయ వంతము అవుతాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న హిందూపురం ప్రజలు సౌమ్యులని, శాంతి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుండడం శుభ పరిణామమ న్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, డి.ఎస్.పి మహేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జె పి కే రాము, సీఐలు కరీం, రాజగోపాల్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, గణేష్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాము, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాయల్ గోపాల్, బిజెపి రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, జనార్దన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా టీఎస్ చేతన్ మంగళవారం తనిఖీ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూ షణ, జనసేన మండల కన్వీనర్ కె.వి.రమణ మండల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మండ లంలో మోడల్ స్కూల్ ను ఏర్పాటు, మూత బడ్డ బీసీ,ఎస్సీ,ఎస్టీ, హాస్టల్లో పునర్ధించాలి, 30 పడకల ఆసుపత్రి లో మార్చురీ ఏర్పా టు, కదిరిలో నిర్వహి స్తున్న గిరిజన గురుకుల కళాశాలను సీజీ ప్రాజెక్టు స్కూ లుకు మార్చడం, మండల ప్రజలకు ఉపాధి కల్పనకు పారిశ్రమల ఏర్పాటు, వంటి అంశాలతో కూడిన వినతిని జిల్లా కలెక్టర్కు వారు అందజేశారు.

# సమగ్ర శిక్షకార్యాలయంలో పార్టీ నామినేటెడ్ పోస్టుల మాదిరి భర్తీ చేస్తున్నారు.

**ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం**



నల్లమాడ,మేజర్ న్యూస్ : సర్వ శిక్ష అభియాన్ లో ఖాళీల నియా మకంలో నిబంధనలు పాటించకుండా అధికార పక్షానికి చెందిన ఉపాధ్యా యులు ముందు నుంచి చెప్తున్నట్లుగానే మా ప్రభుత్వంలో జిల్లా విద్యాశాఖ అధికారి. సమగ్ర శిక్ష కార్యాలయంలో . నిబంధనలు పాటించ కుండా ముందున్న వారిని తీసివేయించి ఇప్పుడు అధికారులపై విపరీతమైన రాజకీయ ఒత్తిడి తీసుకు వచ్చి ప్రతిభకు అన్యాయం చేశారని సత్య సాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బడా హరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ పారద ర్శకంగా నియామకాలు జరగలేదని, ఉన్నత విద్యార్హతలు సర్వీస్ ఉన్నవారికి తక్కువ మార్కులు వేసి ప్రలోభాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఉపాధ్యాయుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు రెండు, మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, ఒక్కొక్క పోస్టుకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ జరపాల్సి ఉండగా అన్ని పోస్టులకు ఒకటే ఇంటర్వ్యూ జరపడమేంటి అలా జరిపి నప్పుడు వేర్వేరు పోస్టులకు ఒకే ఇంటర్వ్యూ అవే అర్హతలు , అనుభవం, విద్యార్హతలు అన్ని ఒకటే అలాంటప్పుడు ఒకే మార్కులు రావాలి తప్ప మూడు పోస్టు లకు మూడు రకాల మార్కులు రావడం ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ఈ నియామకాలను కలెక్టర్, ఎస్ పి డి జోక్యం చేసుకొని వెంటనే రద్దుచేసి తక్షణం కొత్త నోటిఫికేషన్ ఇచ్చి తిరిగి నియామకాలు చేప ట్టాలని కోరారు. లేని పక్షంలో కలిసి వచ్చే ఉపాధ్యాయ సంఘాలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని జిల్లా అధికార యంత్రాంగానికి హెచ్చరి స్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని ఆయన తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన డీకే బాబు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని చిన్న మిట్ట వద్ద నిర్మాణ దశలో ఉన్న శ్రీ చిన్నమిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం తలుపుల ఉప సర్పంచ్ డీకే బాబు (కృష్ణా రెడ్డి) రూ. లక్ష విరాళం ప్రకటించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణం లో భాగంగా ఆర్థిక సాయం ప్రకటించినందుకు ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**తలుపుల, మేజర్ న్యూస్:** మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మంగళవారం తలుపుల మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కూడలి నందు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ మన్సూర్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై నరసింహుడు హాజరై కేక్ కట్ చేసి దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. భారతదేశ ప్రజలకు మదర్ థెరిస్సా చేసిన సేవలను కొనియాడారు.

# మండపాల ఏర్పాట్లకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**- డీజేలకు అనుమతిలో నిరాకరణ - ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి - ఎస్సై మారుతి శంకర్**

**కొత్తచెరువు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టి మండ పాలు ఏర్పాటు చేసే వారు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్ సైట్ లి%స్త్రుఘఅవంప్త్రబర్ఘుజ.అవ్%లి లో పూర్తి వివరాలు నమోదు చేసుకో వాలని ఎస్ఐ మారుతి శంకర్ కోరారు. అలా నమోదు చేసుకున్న వాటిని అన్ని సక్రమంగా ఉన్న యెడల.. వాటిని ఆన్లైన్ నందు పోలీస్ వారు పర్మిషన్ ఇస్తారన్నారు.పర్మిషన్ ఇచ్చిన తరువాత విగ్రహ కమిటీ వారు ఆన్లైన్ నందు క్యూఆర్ కోడ్ ప్రింట్ తీసి గణేష్ మండపాల దగ్గర కనపడేటట్లు లామినేషన్ చేసి ఉంచాలన్నారు. పోలీస్ వారు సంద ర్శించి ఆన్లైన్ నందు స్కాన్ చేసి ఫోటోస్ ఆన్లైన్ నందు అప్లోడ్ చేస్తారు. కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో 3వ రోజు నిమ్మజ్జనం చేయాలని తెలిపారు. ఎటువంటి డీజే లకు అనుమతి లేదని, ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లన్నారు. వినాయక మండపాలు దగ్గర ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగ కుండా చూసుకోవాలి.వినాయక మండపాల రోడ్డు కు అడ్డంగా ప్రజ లకు ఇబ్బంది కలిగే విధంగా ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతి విగ్రహం దగ్గర రోజు 24×7 ఎవరో ఒకరు బాధ్యత కలిగిన వ్యక్తి ఉండేలా కమిటీ సభ్యులు చూసుకో వాలని ఆదేశించారు.

పోలీస్ వారు, వినాయక కమిటీ వారు నిర్ణయించిన రూట్ నందు మాత్రమే ఊరేగింపుగా తీసుకొని వెళ్ళాలి,నిమ్మజ్జనం జరుగు ప్రదేశలలో చిన్నపిల్లలు, మహిళలు, వృద్దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా విగ్రహ కమిటీ వారు జాగ్రత్తగా చూసు కోవాలి, వినాయక నిమజ్జనం రోజున ఆర్గనిజర్స్, యూత్, లీడర్స్ అందరూ పోలీస్ వారికి సహకరించి నిమజ్జనంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరిగే లాగున అందరూ సహకరించాలని కోరారు.

# పోలీస్ కస్టడీకి నూర్ మహమ్మద్

- 3రోజులపాటు పోలీస్ విచారణకు అనుమతి
- నేటినుంచి ఉగ్రవాదలింకులపై విచారించనున్న ధర్మవరం పోలీసులు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐ ఎస్ ఐ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్న ధర్మవరం పట్టణానికి చెందిన నూర్ మహమ్మద్ ను పోలీస్ కస్టడీకి ఇస్తూ కదిరి కోర్టు అనుమతి ఇచ్చింది. 27వ తేదీ నుంచి 29వ తేదీ 12 గంటల వరకు కోర్టు నూర్ మొహమ్మద్ ను కసిడి కి ఇచ్చినట్లు ధర్మవరం పోలీసులు పేర్కొన్నారు. బందోబస్తు మధ్య కడప సబ్ జైలు నుంచి నూర్ మహమ్మద్ ను పోలీసులు విచారణ నిమిత్తం ధర్మవరం తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఉగ్రవాదుల సంస్థలతోపాటు పాకిస్తన్ వాట్సాప్ గ్రూపులలో ఉన్న మహమ్మద్ ను ఈనెల 16వ తేదీన ధర్మవరం పోలీసులు అరెస్టు చేసి కడప సబ్ జైలుకు రిమాండ్ కు పంపిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదులతో లింకులతో పాటు వాట్సాప్ చాటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆధారాలు బయటపడ్డాయి. ఇప్పటికే నూరు మొహమ్మద్ పోలీసుల విచారణలో కొన్ని అత్యంత కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఉగ్రవాద లింకులపై మరింత సమాచారం సేకరించడానికి ధర్మవరం పోలీసులు నూర్ మహమ్మద్ కస్టడీకి కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా మూడు రోజులపాటు విచారణకు కదిరి కోర్టు సోమవారం అనుమతి ఇచ్చింది. నూర్ మహమ్మద్ ధర్మవరంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్లో వంట మనిషిగా పనిచేస్తూ ఆరు ఉగ్రవాద సంస్థలతో పాటు 30 పైగా పాకిస్తాన్ దేశస్థుల వాట్సాప్ గ్రూపులో యాక్టివ్ గా ఉన్నట్లు ఆయన వద్ద ఉన్న సెల్ ఫోన్ ద్వారా పోలీసులు సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తే మరిన్ని ఉగ్రవాదు లింకులు బయటపడే అవకాశాలు ఉన్నాయని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. నూర్ మహమ్మద్ నిత్యం ఉగ్రవాద సంస్థలతో ఫోన్ చార్జింగ్ నిర్వహిస్తుండడం వల్ల ఆయన కార్యకలాపాలు ఎంతవరకు కొనసాగుతున్నాయి? ఉగ్రవాదంలోకి ఇంకా ఎంత చేరేలా ప్రభావితం చేశారు అన్న కోణంలో కూడా విచారించనున్నారు. ప్రధానంగా ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడంలో నూర్ మహమ్మద్ కీలక పాత్ర పోషించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఉగ్రవాదం వైపు ఎంతమంది యువతను ప్రేరేపితులను చేశారు. వీటివల్ల యువతకు ఏం లాభం కల్పిస్తున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ఎటువంటి ఒప్పందాలు చేసుకున్నారన్న కోణంలో కూడా పోలీసులు విచారించడానికి సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. నూర్ మహమ్మద్ ను అరెస్టు చేసిన తర్వాత ఆయనతో టచ్ లో ఉన్న పలువురు ఉగ్రవాద లింకులు గల వ్యక్తులు ప్రధానంగా నూర్ మొహమ్మద్ ప్రేయసి కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. అజ్ఞాతంలో ఉన్న వారిని కోవడానికి ఐబి ఎన్ఐఎ ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా నూర్ మహమ్మద్ ను తీసుకోవడం ద్వారా అత్యంత కీలకమైన సమాచారాన్ని రాబట్టే అవకాశాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ.కుంట

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా**



అనంతపురం, మేజర్ న్యూస్ పర్యావరణ పరిరక్షణ అనేది అందరి సామాజిక బాధ్యతని పర్యావరణం పాడైతే మానవుని యొక్క మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన కెమికల్స్ రంగుల తో చేసిన విగ్రహాలు వాడటం పూర్తిగా నిలిపివేసి మట్టి వినాయకుడిని పూజించాలని ఈ మట్టిని మరల నదిలో కలపడం వలన పర్యావరణంకు ఎటువంటి హాని ఉంటదని లిపర్యావరణ పరిరక్షణ లో భాగంగా సాయి ట్రస్ట్ వారు గత 20 సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారని ఇది అభినందనీయమని ఆయన అన్నారు .

సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దాదాపు 1000 మట్టి విగ్రహాలను నిన్న మున్సిపల్ కాంప్లెక్స్ లో,ఈ సాయి ట్రస్ట్ కార్యాలయంలో, సాయి నగర్ పంపిణీ చేసినమని , వీటికి ఆ మాతృమూర్తి రుక్మిణి ఆర్థిక సహాయం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయభాస్కర్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలు, వసూలు చేసే వారిపై ఉక్కు పాదం

**: వన్ టౌన్ సీఐ.వెంకటేశ్వర్లు.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అధిక వడ్డీలు వసూలు చేస్తూ పేదలని, జల గల్లా పీల్చి పిప్పి చేస్తు న్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి పై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ వెంక టేశ్వర్లు తెలియజేశారు. వీరుగతంలో పాతూర్ బంగారు షాపు వద్ద స్వర్ణకారుని చితకబాదిన నిందితులనీ,నేడు, బైండోవర్ చేసినట్టు వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తేజైలుకు పంపుతానని హెచ్చరికలు జారీచేశారుఎవరైనా బాధితులను వేధిస్తే జిల్లా బహిష్కరణ కేసులు కూడా నమోదు చేస్తామని అధిక వడ్డీ వసూలు చేస్తున్న నిందితులను హెచ్చరించిన, వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు,బాధితులు, ఎవరైనా ఉంటే తనను నేరుగా కలవాలని ఎవరికీ భయపడకూడదు అని సీఐ వెంకటేశ్వర్లు. అభయం ఇచ్చారు.

## ఆర్థిక మంత్రి పయ్యావులకు జెసి ఆత్మీయ పలకరింపు

**జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రత్యేక ఆకర్షణ**





**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి జిల్లా సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలింగన చేసుకొని ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రధానంగా హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జిల్లాను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గానికి నీటిని అందించే అంశానికి సంబంధించి పలు విషయాలను ఆయనతో చర్చించారు. ఈ సమావేశంలో ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయనతో పాటు రాష్ట్ర షాప్ చైర్మన్ రవి నాయుడు తో ప్రత్యేకంగా పలకరించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సామాగ్రి వితరణ

**ఎస్ వి ఎస్ సర్జికల్స్ ఆధ్వర్యంలో ఇనుప ర్యాక్ అందజేత**



**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగానికి ఎస్ వి ఎస్ సర్జికల్స్ వారు ఇనుప రాక్ లను అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దాతల సహకారంతో రోగులకు మరింత సేవలను అందించేందుకు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ సర్జికల్స్ ఆదిత్య కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర వైద్య విభాగానికి అందించిన రాక్ ల ద్వారా ప్రధానంగా మందుల నిల్వ ఉంచేందుకు ఎంతో దోహదం చేస్తాయని వారు స్పష్టం చేశారు. దాతల సహకారంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వారు వెల్లడించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రోగుల తాకిడి రోజు రోజుకు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో దాతల సహకారంతో మెరుగైన వైద్య సేవలను అందించడమే కాకుండా రోగులకు మరిన్ని వసతులను కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ రామకృష్ణ డాక్టర్ శివకుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ లు డాక్టర్ శ్రీనివాస శౌరి, డాక్టర్ శ్రీనివాసులు, వైద్యులు నూరుల్లా ఖాన్, మొహమ్మద్ గౌస్, కౌసర్ బేగం, మహేష్ కుమార్, బయో మెడికల్ ఇంజనీర్ గురు బసవ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**-ఎస్పీ.జగదీష్.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఎస్పీ.జగదీష్, శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులే కుండా ప్రజలకు అసౌకర్యం కల్గకుండా జరుపుకోవాలని సూచించారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం

**నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం, మేజర్ న్యూస్** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడిని పూజిద్దామని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ లో కాంట్రాక్టర్ కోనా రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహల పంపిణీ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి ప్రతిమలనే పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలు, రసాయన రంగులతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు..మట్టి విగ్రహలను పంపిణీ చేయడం పట్ల కోనా రాజారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు కొనసాగుతున్న వాజపేయి క్రికెట్ టోర్నీ

- బీజేపీ నాయకుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందుకున్న ప్లేయర్స్



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో జరుగుతున్న అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 మంగళవారం ఏడవ రోజు పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. మంగళవారం నిర్వహించిన మూడు పోటీలలో ఆరు జట్లు తలపడి ప్రేక్షకులను అలరించాయి. మైదానమంతా ఆటగాళ్ల పోరాట పటిమ, ప్రేక్షకుల హర్షధ్వానాలు, ఉత్సాహభరిత వాతావరణంతో క్రీడా సంబరాన్ని తలపించింది. మంగళవారం తొలి మ్యాచ్‌లో గొట్లూరు మరియు జీ.కే.పీ - లెవెన్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన గొట్లూరు జట్టు ధాటిగా ఆడి మంచి స్కోరు సాధించింది. అనంతరం బౌలర్లు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రత్యర్థి జట్టు రన్స్‌ను నియంత్రించడంతో, 28 పరుగుల తేడాతో గొట్లూరు జట్టు ఘన విజయం సాధించింది. మ్యాచ్ మొత్తంలో సమన్వయంతో ఆడిన గొట్లూరు ఆటగాళ్లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. రెండవ మ్యాచ్‌లో రాంనగర్ స్టార్స్ మరియు బడన్నపల్లి వారియర్స్ జట్లు పరస్పరం తలపడ్డాయి. మ్యాచ్ ప్రారంభం నుంచే రెండు జట్ల ఆటగాళ్లు ఆసక్తికరమైన పోటీని అందించగా, చివరి ఓవర్ల వరకు ఉత్కంఠ కొనసాగింది. అయితే, కీలక సమయాల్లో రాంనగర్ స్టార్స్ జట్టు ఆటగాళ్లు ప్రతిభ చూపడంతో 16 పరుగుల తేడాతో విజయం తమ సొంతం చేసుకున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో రాంనగర్ ఆటగాళ్ల సమన్వయం వారికి విజయాన్ని అందించింది. మూడవ మ్యాచ్‌లో రామాపురం - లెవెన్స్ మరియు ఎస్.వి బాబు యూత్ జట్లు తలపడ్డాయి. ఈ పోరులో రామాపురం జట్టు అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం సాధించింది. బ్యాట్స్‌మెన్ భారీ స్కోరు కట్టిపడేసి, బౌలర్లు ఖచ్చితమైన లైన్, లెంగ్త్‌తో ప్రత్యర్థులను కట్టడి చేశారు. ఫలితంగా, 98 పరుగుల భారీ తేడాతో రామాపురం - లెవెన్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ రామాపురం జట్టు అభిమానులకు మరపురాని క్షణాలను అందించింది. రోజంతా జరిగిన ఈ మూడు పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సత్కరించారు. మొదటి మ్యాచ్‌లో గొట్లూరుకు చెందిన చందు, రెండవ మ్యాచ్‌లో రాంనగర్ స్టార్స్‌కు చెందిన బాలు, మూడవ మ్యాచ్‌లో రామాపురం లెవెన్స్‌కు చెందిన కాటమయ్య తమ అద్భుత ప్రదర్శనతో ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. ఈ అవార్డులను బీజేపీ నాయకులు ఆటగాళ్లకు జ్ఞాపికల రూపంలో అందజేశారు. ఈ ఏడవ రోజు పోటీలు ముగియగానే టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరిత దశలోకి ప్రవేశించింది. జట్లు ఫైనల్స్ వైపు దూసుకెళ్తున్న క్రమంలో ప్రతి మ్యాచ్ క్రీడాభిమానులకు మరపురాని అనుభూతిని అందిస్తోంది. ఆటగాళ్ల ప్రతిభ, సమన్వయం, క్రీడాస్ఫూర్తి మైదానాన్ని క్రీడా పండుగ వాతావరణంగా మార్చేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, కోచ్ పృధ్వి, కోచ్ రాజశేఖర్, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, మైనార్టీ నాయకులు నబి రసూల్, దర్శనమల ధనుంజయ, చింతా బాలకృష్ణ, చంద్ర మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## 29న మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం

టిడిపి యువ నాయకులు
శ్రీధర్ నాయుడు , మారుతి ప్రసాద్




**రామగిరి మేజర్ న్యూస్:** మంచికి మారుపేరు పరిటాల కుటుంబం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందిస్తోంది ఈనెల 30వ తేదీన పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా ముందుగానే 29వ తేదీన రామగిరి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరము మరియు ఎమ్ ఎస్ రామయ్య హాస్పిటల్ బెంగళూరు వారిచే ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడుతుందని రామగిరి మండలం టిడిపి యువ నాయకులు శ్రీధర్ నాయుడు కుంటిమద్ది మారుతి ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ సహకారంతో మండల కేంద్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతుందని అదేవిధంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు స్వర్గీయ పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కూడా జరుగుతుందని ఇటువంటి మహోత్తర కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసి ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించే పరీక్షలను చేయించుకోవాలని వారు తెలిపారు.

## పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణకు భారీగా తరలివద్దాం..

పరిటాల రవన్న జయంతిలో పాల్గొందాం... టిడిపి సీనియర్ నాయకులు



**రామగిరి మేజర్ న్యూస్:** స్వర్గీయ నంద మూరి తారకరా మారా వు స్వర్గీయ పరిటాల రవీంద్ర కాంస్య విగ్ర హాల ఆవిష్కరణకు భారీ గా తరలివద్దం పరిటా ల రవన్న జయంతిలో పాల్గొందాం అని రామగిరి మండలం టిడిపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా రామగిరి మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఈనెల 29వ తేదీన విగ్రహాల ఆవిష్కరణ, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ పరిటాల తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, కన్వీనర్ సుధాకర్, శ్రీరామ్ నాయక్, కుంటిమద్ది రంగయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ముత్యాలు, టిడిపి సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసులు, విశ్వనాథ్ ,మాదాపురం లింగమయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌కు స్థలం కేటాయించండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 108 అంబులెన్సు వాహనం నిలిపేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ 108 సిబ్బంది టిడిపి మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ సారద్యం తహసీల్దార్ మారుతీ ప్రసాద్ వినతిపత్రం ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గోరంట్ల మండల ప్రజలకు నిరంతరం అత్యవసర సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనం నిలుపుకోవడానికి స్థలం షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నట్లు వారు వివరించారు. తాము గత 20 సంవత్సరాలుగా 108 సేవలను మండల ప్రజలకు అందిస్తునమని అయితే అంబులెన్స్ నిలుపుకోవడానికి కానీ ఇండెంట్ నిల్వచేసుకోవాడిని తాము ఉండడానికి సరైన స్థలం కానీ షెల్టర్ కానీ లేదని వారు విన్నవించారు అధికారులు స్పందించి 108 వాహనం కోసం ప్రభుత్వం స్థలాన్ని ( షెల్టర్ ) ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్పందిస్తూ 108 వాహనం సిబ్బంది సమస్యను ఉన్నత అధికారుల దృష్టికీ తీసుకెళ్లి పరిష్కరిస్తామని తహసీల్దార్ మారుతీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువ నాయకులు ఉమర్ ఖాన్, 108సిబ్బంది శ్రీదేవి, నాగేంద్ర, శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి: తహసీల్దార్



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగను మండలంలో శాంతి యుతంగా, సామ రస్యంగా ప్రజలు జరుపు కోవాలని తహ సీల్దార్ బాస్కర్ రెడ్డి అధి కారు లకు సూచించారు. పండు గ ఏర్పాట్లపై మండల అధికారులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ విబాగాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం మొత్తం ప్రజలంతా సుఖశాంతులతో పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పర్యవేక్షణ పండుగ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలి. ప్రతి గ్రామంలోనూ శాంతి కమిటీలను ఏర్పాటు చేసి, పండుగను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి. విద్యుత్ సరఫరా పండుగ రోజున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలి . పారిశుధ్యం, పరిశుభ్రత విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలు, మండపాల వద్ద, మరియు నిమజ్జనం చేసే చెరువులు, నదుల వద్ద పరిశుభ్రతను పాటించాలి. పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి. నిమజ్జన ఏర్పాట్లు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు పర్యవేక్షించాలి. నిమజ్జన మార్గాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## సాగులో మెలకువలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలోని డోని ముక్కల, సంఘాల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మరియు ఖరీఫ్ పంట సాగులో మెలకువలు మరియు సాయిల్ హెల్త్ కార్డ్స్ పై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని డి లీనా వసుంధర అధ్యక్షతన శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని రుమానా బేగం పంటల సాగులో మెలకువలు పాటించడం మరియు భూసార పరీక్షల ప్రాముఖ్యత వివరించారు. అప్పుడే సదరు భూమికి పోషకాలు ఏవేవి అవసరమవుతాయో అవగాహన గావడానికి వీలుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరం మేరకే పంటలకు తగ్గట్లు ఎరువులను వాడుకోవాలని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులైన డ్రోన్ల వినియోగం గురించి రైతులకు వివరించడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా డ్రోన్లు 80% సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలపడం అయినది. ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు రాజ్యలక్ష్మి, నాగరాజు, రైతులు సుబ్బన్న, రాజు, రాజేష్, చంద్రశేఖర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ కార్యవర్గం ఎన్నిక




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణ ఏపీటీఎఫ్ శాఖ కార్యవర్గాన్ని స్థానిక మున్సిపల్ హైస్కూల్లో లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి సానే రవీంద్ర రెడ్డి, పరిశీలకులు పి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్ కుమార్, బి కే ముత్యాలప్ప, బలరాముడు ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులుగా జెన్ని నాగప్ప, అధ్యక్షులుగా ఎన్ గోపి, ప్రధాన కార్యదర్శిగా ఏం అంజి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా నాగభూషణ నాగశేఖర్, శిరీష, పెన్ రామాంజనేయులు కార్యదర్శులుగా బషీర్ అహ్మద్, కే విజయ్ కుమార్, ఎం. దుర్గా, బి.కాంతమ్మ జిల్లా కౌన్సిలర్స్ గా ఉమాపతి, అమానుల్లా ఓబులేష్, కృష్ణవేణి జగదీష్, వెంకటరమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా శేఖర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఎన్నికైన కమిటీ వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

### ఆత్మకూరులో

## “మీ సమస్య మా బాధ్యత”



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశానుసారం ఆత్మకూరు మండల ఇన్చార్జ్ బాలాజీ సూచన మేరకు మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో తహసిల్దారు, మండల అభివృద్ధి అధికారి, సచివాలయ ఉద్యోగుల పంచాయతీ అధికారుల సమక్షంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజల వివిధ సమస్యలతో 700కు పైగా వినతి పత్రాలు స్థానిక సమస్యలు అధికారులకు పార్టీ నాయకులకు వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, హిందూపురం పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి లక్ష్మీదేవమ్మ, రాప్తాడు నియోజకవర్గం వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు ఓబుళపతి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, విశ్వబ్రాహ్మణ, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యనారాయణ, రాందాసు, అక్కులన్న, పి సూర్యనారాయణ, మూడిండ్ల ఆ దెబ్బ పల్లె మనోహర్, మజ్జిగ అశోక, వడ్డే సరళ, బాబా చికెన్ వల్లి, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షులు ఉరుముల ఓబులేసు, నరసింహులు, రవి ప్రసాద్, రవీంద్రారెడ్డి, చిన్న హనుమంతు, బొమ్మయ్య, వెంకటేశు, అంకె ఆనంద్, సాకే ఉమాపతి, సుధాకర్ రెడ్డి, గ్యాస్ శీన, వడ్డే ఒసురప్ప, ఎగ్గిడి మురళి, ఎగ్గిది ఉష తదితరులు పాల్గొనడం జరిగింది.

## తీవ్ర యూరియా కొరత.. ఇబ్బందులకు గురవుతున్న రైతులు

**ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే యూరియా సమస్య ప్రభుత్వం తీర్చాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ప్రచార కార్యదర్శి నాగరాజు అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ బ్యాంకుల దగ్గర రైతులకు యూరియా రేపు మాపు ఇస్తామంటూ రైతులను ముప్పతిప్పలు పెడుతున్న ఎరువుల సొసైటీ బ్యాంకుల రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ముఖ్యంగా వరి సాగు చేస్తున్న రైతులు అవసరమైన యూరియా అందకపోవడంతో కష్టాల్లో కూరుకుపోయారని అన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో కనేకల్, బొమ్మనహాళ్ మండలాలు వరి సాగులో ప్రధానంగా నిలుస్తున్నాయని, కానీ వరి పంటకు అవసరమైన యూరియా అందకపోవడం వల్ల రైతులు వరి సాగు చేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేసినా, ఒక రైతుకు కేవలం రెండు ప్యాకెట్లు మాత్రమే ఇవ్వడం రైతులకు మరింత సమస్యగా మారిందని తెలిపారు. ఒక ఎకరా వరి సాగు చేస్తున్న రైతు, ఐదు ఎకరాల వరి సాగు చేస్తున్న రైతు ఇద్దరికీ సమానంగా రెండు ప్యాకెట్లు మాత్రమే ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని ఎమ్మార్పీఎస్ హెచ్ నాగరాజు ప్రశ్నించారు. ఒక ఎకరాకు కనీసం రెండు యూరియా ప్యాకెట్లు ఇవ్వాలని, ఐదు ఎకరాలు ఉన్న రైతుకు కనీసం పది ప్యాకెట్లు అందించాలని, యూరియా ఇవ్వని పక్షంలో రైతులు ఎలాంటి పరిస్థితుల్లో పంట సాగు చేయగలరు అని వారు ప్రశ్నించారు. ఈ పరిస్థితి కొనసాగితే, కనేకల్ పట్టణంలోని వ్యవసాయ రైతులతో కలిసి ధర్నా చేస్తామని ఎమ్మార్పీఎస్, హెచ్ నాగరాజు హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హెచ్ నాగరాజు లాలు ప్రసాద్, సమర, టిసి మారెన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ సొల్లాపురం దివ్య దీపిక



**కనేకల్, మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించి పంటల పండించిన రైతు కుటుంబంలో చదువుల తల్లి సరస్వతి వికసించింది దివ్య దీపిక అనే విద్యార్థిని ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తల్లిదండ్రుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలోని వీరస్వామి రైతు కుమార్తె దివ్యా దీపిక ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తండ్రి ఎర్రిస్వామి ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తండ్రి ఎర్రిస్వామి మాట్లాడుతూ అనంతపురం కురుగుంట రెసిడెన్సి గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతూ నీట్ కోచింగ్ తిరుపతి కె ఎస్ ఆర్ ఎమ్ ఇన్స్టిట్యూట్ లో లాంగ్ టర్మ్ ఒక సంవత్సరం చదివి ఎంబిబిఎస్ కోచింగ్ లో చేరి కష్టపడి చదివి పరీక్షలో 434 మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించింది అన్నారు. ఎంబీబీఎస్ సీటు వచ్చినందుకు గాను కుప్పం పిఎస్ కాలేజీలో సీటు వచ్చిందని దివ్య దీపిక తండ్రి సంతోషాన్ని బంధువులు అందరికీ తెలిపాడు. గ్రామ ప్రజలు కూడా దివ్య దీపికకు ఎంబీబీఎస్ సీటు సంపాదించిన ఆనందంలో అందరూ దివ్య దీపిక కు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివితే కోట్ల రూపాయల గల చదువు కూడా ఉచితంగా లభిస్తుందని మరొకసారి సొల్లాపురం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి కూతురు దివ్య దీపిక నిరూపించారు.

## అనాథ పిల్లలకు సాయం చేయడం మన అదృష్టం

**- ఏటిఎల్ వెంకటేశులు**

**కనేకల్, మేజర్ న్యూస్ :** అనాథ పిల్లలకు సాయం అందించడం ఒక గొప్ప వరమని మన అదృష్టమని ఆర్డిటి ఏటీఎల్ వెంకటేశులు అన్నారు. కనేకల్లు మండల పరిధి లోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంట గ్రామంలో అంబేద్కర్ దళిత కాలనీ యందు పాఠశాలలో స్పందించు సాయమందించు కార్యక్రమంలో భాగంగా సేవా హుండీ పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిటి సంస్థ ఏటీఎల్ వెంకటేశులు, సివో, హనుమంత రాయుడు, గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ ఆధ్వర్యంలో సేవా హుండీ లను సంఘ సభ్యులందరికీ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటిఎల్ వెంకటేనులు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని హుండీ ద్వారా కొంత పొదుపు చేసుకొని సంవత్సరానికి ఒకసారి ఫాదర్ ఫెర్రర్ జయంతి రోజున తమవంతు చందాగా అనాథ పిల్లల చదువుల కోసం సహాయం చేయాలని చెప్పారు. సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా బాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మెంబర్లు, మహిళలు, యువకులు, నెట్ వర్క్ లీడర్లు, గ్రూపు లీడర్లు మరియు యువకులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళవారం ఎరువులు దుకాణాలను పలువురు అధికారులతో కూడిన బృందం తనిఖీ నిర్వహించారు. స్థానిక బ్యాంక్ సర్కిల్ పరిధిలో ఉన్న హరిహరేశ్వర ఎరువులు దుకాణాన్ని తహసిల్దారు ఓబులేష్ కుందుర్పి, కంబదూర్ వ్యవసాయశాఖ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఎరువులు దుకాణాన్ని తనిఖీ నిర్వహించగా ఏలాంటి తేడాలు కనిపించలేదన్నారు.

## ఘనంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి జయంతి వేడుకలు





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ వీరభద్రేశ్వర స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో కనేకల్ లింగాయతుల సంఘం సభ్యులు పురోహితులు నాగరాజు స్వామి మృత్యుంజయ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ తాళాలతో మహిళల కలిశాలను పట్టుకొని వేదావతి హగిరి వరకు ఊరేగింపుగా వెళ్లి గంగ పూజ నిర్వహించి కలిశాలతో గంగని దేవాలయం కి తెచ్చారు. అనంతరం స్వాముల ఆధ్వర్యంలో బస్మాభిషేకం మహా రుద్రాభిషేకం ఆకపూజ వివిధ అభిషేకాలు నిర్వహించారు. బసవరాజు వేషధారణలో స్వాములు ప్రత్యేకంగా ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది అనంతరం అన్నదానం వినియోగించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సంఘం సభ్యులు నాగరాజు, మంజునాథ, చెన్నప్ప, బండయ్య గౌడ, మరియప్ప, శరభన్న గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తే ...

**తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సస్పెండ్ చేయించారు...**

**ఖబర్దార్ ప్రకాశ్ రెడ్డి.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మూల్యం తప్పదు...**

**ప్రకాష్ రెడ్డి జాగ్రత్త నీ అరాచకాలు విడతల వారీగా విడుదల చేస్తా..**

**వైసిపి సానుభూతిపరుడు మహానంద రెడ్డి అల్టిమేటం**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** వైసిపి పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఇంతవరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి పై అభిమానంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రేమతో ఉన్నాం. ఇకపై ఇష్టానుసారం మాట్లాడితే మూల్యం తప్పదు. విడతల వారీగా మీ అరాచకాలను బయటపెడతానని వైసిపి సానుభూతిపరుడు మహానంద రెడ్డి అల్టిమేటం ఇచ్చారు. మంగళవారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మహానంద రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మా గ్రామంలో హత్యలు జరిగిన మాట వాస్తవమే.. 19 మంది నిందితులు ఉన్నారు. చరిత్ర తెలియకపోతే తెలుసుకో.. ప్రకాశ్ రెడ్డి. పరిటాల సునీతతో రాజీ అయ్యానని మాట్లాడవ్. ప్రకాష్ రెడ్డి ఇలాగే మాట్లాడితే సహించేది లేదన్నారు. మేము రాజీ అయితే మా అన్న భూమిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డిని ఎందుకు చంపిస్తారు. మాపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు. పార్టీ కోసం మేము కష్టపడి పని చేస్తుంటే.. అజ్ఞాతంలోకి వెళ్లి, గుజరాత్ లో దాక్కున్నావ్ అన్నారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డిపై దాడి చేయించారు. అధికార మదంతో పోలీసుల ద్వారా అనేక దౌర్జన్యం చేశారు.

పోలీస్ స్టేషన్ కు నా భార్యను తీసుకెళ్లి అవమానం చేశారు. దుర్మార్గంగా ప్రవర్తించావ్.. ప్రకాష్ రెడ్డి. ఇంకా మాపై కక్ష్య సాధింపు చేస్తూ విమర్శలు చేస్తున్నావ్. ఎన్నికల్లో అనేక అరాచకాలు చేశారు. ఇందులో దగ్గుపాటి హస్తం కూడా ఉందని ఆరోపించారు. 33 ఓట్లతో నా భార్య వైసీపీ తరపున గెలిస్తే.. టీడీపీకి డిక్లరేషన్ ఇప్పించావ్.. పరిటాల సునీతతో మేము ఎందుకు రాజీ అవుతాము. ప్రకాష్ రెడ్డి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నావ్.. మీ అన్నదమ్ములు అంత మా ఇంటి దగ్గరకు వచ్చి సపోర్ట్ చేయమని అడుక్కున్నారు. ఆస్తులు పోగొట్టుకొని నీ గెలుపు కోసం పనిచేశామ్. ఇంత చేస్తే.. పరిటాల సునీత కోసం పనిచేశామని చెబుతున్నావ్. అవసరానికి పని చేయించుకొని.. తరువాత విమర్శలు చేసే నీచ చరిత్ర నీది. మా అన్న హత్య కేసులో ఉన్న వారిని వెంట పెట్టుకొని తిరిగావు. ఇప్పటికే మా ఇంట్లో ఇద్దరిని కోల్పోయినాము.. మళ్ళీ చిచ్చు పెడుతున్నావ్...

అమెరికాలో ఉన్న మా అన్న కొడుకుకు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కాల్ చేసి మహనంద రెడ్డిని చంపిస్తాం అని అన్నారు. కాల్ రికార్డ్స్ ఉన్నాయ్.. అన్ని బయట పెడతామన్నారు.

పరిటాల రవి దగ్గర ఆశ్రయం పొంది.. విబేధాలు సృష్టించి.. మళ్ళీ మద్దలచెరువు సూరి దగ్గరకు చేరుకున్నావ్. భయపడి హైదరాబాద్, బెంగళూర్ లో దాక్కుంటావ్..

ఊరు వదిలి వెళ్లి బతికే చరిత్ర నీది. మా అన్నను చంపిన తరువాత.. నాపై 5, 6 సార్లు హత్యకు కుట్ర జరిగింది. ఎన్ని జరిగినా నేను ఊరును వదిలిపోలేదు. ప్రకాష్ రెడ్డి చుట్టూ భూకబ్జాదారులను పెట్టుకున్నావ్. మీ అన్నదమ్ముల ముగ్గురికి మూడింది. మా రెండో అన్న మరణం వెనుక ఉన్న వారి వివరాలు త్వరలో బయటపెడుతా.. పరిటాల కుటుంబంతోను, దగ్గుపాటి ప్రసాద్ తోను.. ప్రకాష్ రెడ్డి లోపాయకారి ఒప్పందాలు చేసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలోను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నన్ను హత్య చేయించాలని చూశారు. దీని వెనుక దోపుదుర్తి సోదరులు ఉన్నారు. చెక్ డ్యామ్ లు, ఉప్పరపల్లి వంక ఫోరమ్ పొలాలకు అమ్ముకున్నావ్. ఈనాడు కార్యాలయ వెనుక నకిలీ ఎక్స్ ఆర్మీ పట్టా సృష్టించి అమ్ముకున్నావ్. ప్రకాష్ రెడ్డి జాగ్రత్త.. నీ అరాచకాలు విడుతలవారిగా విడుదల చేస్తానని మహానంద రెడ్డి హెచ్చరించారు.

## ఆర్టీసీ లో పదోన్నతులకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: గత కొన్ని ఏళ్ళుగా నిలచిపోయిన ఏపి ఎస్ ఆర్టీసీ ఉద్యోగు లకు పదోన్నతులకు ఆర్టీసీ రెగ్యులేషన్స్ మేరకు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళ వారం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి. రమణ తెలిపారు. గతములో అనేక మార్లు ఎన్.ఎం. యు.ఎ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మేరకు గ్రీన్ సిగ్నల్ రావడము, ఈ నెల 31 లోగా అన్ని కేటగిరిలలో పదోన్నతులు కు అవకాశము కల్పించ డము పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి, మేనేజింగ్ డైరెక్టర్ కి ధన్యవాదములు తెలిపారు. ఎన్నో ఏళ్ళు పెండింగ్ పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్ర నాయకులు హరిమోహన్, డిపో నాయకులు రామక్రిష్ణ, బైరిశెట్టి, అశ్వర్థ మయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ హిందూపురం ఆధ్వర్యంలో నేత్ర, అవయవ దానం అవగాహన సదస్సు




హిందూపురం మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ హిందూపురం ఆధ్వర్యంలో సేవా మందిర్ లోని ఏ.ఎం.లింగన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేత్ర, అవయవదానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన రోటేరియన్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు నేత్ర, అవయవదానం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.దానాలలోకెల్లా ఉత్తమమైన దానం అవయవదానం అని, మరణానంతరం కూడా మరొకరికి జీవనం ప్రసాదించవచ్చని ఆయన అన్నారు. అవయవదానం చేయడానికి ముందు ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి,దానిపై అవగాహన పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆర్టీఎన్. ఎం.ఏ.కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, నేత్ర, అవయవదానం ఒక గొప్ప మానవతా దృక్పథం. దీనివల్ల నిస్సహాయ స్థితిలో ఉన్న ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన పెంచుకొని, మరణానంతరం తమ అవయవాలను దానం చేయడానికి ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.అనంతరం, క్లబ్ కార్యదర్శి ఆర్టీఎన్. ఏ.శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు మన పాఠశాల విద్యార్థులకు అవయవదానంపై అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులు ఈ సందేశాన్ని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలియజేసి, సమాజంలో అవయవదానంపై సానుకూల వాతావరణాన్ని సృష్టించాలి అని కోరారు.అనంతరం, విద్యార్థులకు అవయవదానం ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబుల్కొండయ్య, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లగేజీ ఆటోను ఢీకొన్న ద్విచక్ర వాహనం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: కర్ణాటకలోనే ఓ గ్రామానికి మారెమ్మ జాతరకు వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో లగేజ్ ఆటోని ద్విచక్రర వాహనం వెనుక నుంచి ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన హీరేహాళ్ మండల పరిధిలోని మంగళవారం చోటుచేసుకుంది.... పోలీసుల వివరాల మేరకు కొత్త హడగలి గ్రామానికి చెందిన వన్నూరు స్వామి , తండ్రి వన్నూరప్ప అనే వ్యక్తి కర్ణాటక లోని ఉర్తాల్ గ్రామంలో మారెమ్మ జాతరకు వన్నూరు స్వామి వెళ్లి, జాతర ముగిసిన తర్వాత తిరిగి తన స్వగ్రామానికి బయలుదేరాడు.. మార్గ మధ్యలోనే మండలంలోని పెన్నంపల్లి గేట్ వద్ద ఒక్కసారి కి రాగానే టైర్ పంచరయ్యి ఆగి ఉన్న లగేజ్ ఆటోను కొత్త హడగాలి గ్రామస్తుడైన వన్నూరు స్వామి వెనుక నుంచి బలంగా ఢీకొన్నాడు... ప్రమాదంలో వన్నూరు స్వామి అక్కడికక్కడే (44) మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి... ఇతను భార్య భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. మారెమ్మ జాతరకు వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయావా అంటూ.. కుటుంబ సభ్యులు కన్నీరు మున్ని రుగా వినిపించారు... మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## మహెూన్నత మానవతావాది మదర్ థెరిసా

### రాయదుర్గం సామాజిక కార్యకర్త : బి.ఎన్. నాదల్

### ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మానవత్వం మూర్తీభవించి మానవసేవే మాదవ సేవగా భావించి తన జీవితాన్ని చివరి వరకు అనాథసేవలకు అంకితం చేసిన మహెూన్నత మహిళ మదర్థెరిస్సా అని రాయదుర్గం సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ అన్నారు.

మదర్థెరిస్సా అసలు పేరు ఆగ్నస్ గోన్షా బోజాక్షువు, యుగోస్లేవియా దేశంలో స్కోప్జి (ప్రస్తుతం ఇది మాసిడోనియా రాజధాని) అనే పట్టణంలో సామాన్య రైతు కుటుంబంలో 1910 ఆగస్టు 26న ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) జన్మించిందని. దిక్కు, మొక్కులేని ధీనజనులకు సాయపడాలనే తపనతో పలు కార్యక్రమాలు చేపట్టింది, 1928లో ఐర్లాండ్లోని లొరెటో కాన్వెంట్ మఠంలో చేరి శిక్షణ పొందింది, ఆ రోజుల్లో యుగోస్లేవియాకు చెందిన క్రైస్తవ మత ప్రచారకులు బెంగల్ ప్రాంతంలో అధికంగా ఉండేవారు అని అన్నారు. వారి ద్వారా భారతదేశ ఔన్నత్యాన్ని గురించి విన్న ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) 1929లో చూసే భాగ్యం లభించింది 1929లో ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) డార్జిలింగ్ ప్రాంతంలో ప్రత్యేకంగా మఠకన్య శిక్షణ పొంది 1931లోదీక్ష స్వీకరించింది, 1937లో ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) మదర్థెరిస్సాగా మారిపోయింది అని అన్నారు.

కలకత్తాలోని లొరెటో కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది, తన సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు మిషనరీ ఆఫ్ ఛారిటీ సంస్థను ప్రారంభించింది, అ లా పలు సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ఉండగా అప్పటి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి బీసీ రాయ్ లిఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) చేస్తున్న సేవలను అప్పటి భారత ప్రధాని నెహ్రూ దృష్టికి కూడా మదర్ సేవలను తీసుకునిపోవడంతో ఆమె చేస్తున్న కార్యక్రమాలను భారతదేశమంతా గుర్తించింది, అనంతరం 1952లో వృద్ధుల కోసం నిర్మల్ హృదయ్, అనాథ పిల్లల కోసం శిశుసదన్ ఏర్పాటు చేశారు, కుష్టు వ్యాధి గ్రస్తుల కోసం శాంతి నగరం పేరుతో ఆశ్రమాన్ని నిర్మించారు, అని అన్నారు బి ఎం నాదల్ ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా) కార్యక్రమాలు అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి సుమారు 100 దేశాలలో ఆమె సేవా సంస్థలు నెలకొల్పింది.

**ఫ ఆగ్నస్ గోన్షా బోజాక్షువు (మదర్థెరిస్సా)**

మన దేశం పద్మశ్రీ, నెహ్రూ అవార్డు, భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి పలు అవార్డులతో సత్కరించిందని ఆమె ఆశయాలను కొనసాగించే విధంగా ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని సామాజిక కార్యకర్త బి. ఎన్.నాదల్ పేర్కొన్నారు.




## వైసిపి నేత అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ..

### ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి నేత ఎమ్మెల్యే అనంత చంద్రారెడ్డి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అనంతపురం 50వ డివిజన్ ప్రధాన సర్కిల్లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు అనంత చంద్ర రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డిలు హాజరయ్యారు. డివిజన్ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పొందారు. డివిజన్లో అనిల్ కుమార్ గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం కేఎల్ దేవి, సుజాత రెడ్డి, పార్వతి, నరేంద్ర రెడ్డి, మధుసూదన్ రెడ్డి రవిశంకర్ రెడ్డి తిమ్మారెడ్డి మహేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కొర్రకోడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

కూడేరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొర్రకోడు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, తన కుమారుడు. రామాన్స్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కొర్రకోడు గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరకులు, స్వీట్లు పంపిణీ చేశారు.

## ట్రయాంగిల్ లవ్ స్టోరీ లో ట్విస్ట్.

### నిన్నటి దినం ల్యాబ్ టెక్నీషియన్. స్వాతి, ఉరివేసుకుని ఆత్మహత్య.

### స్వాతిని మోసం చేసిన కిరణ్,ను ప్రియురాలు భారతిని రిమాండ్ కి పంపించిన రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్.

### ట్రయాంగిల్ ,లవ్ స్టోరీలో ప్రియుడు,కిరణ్ ప్రియురాలు భారతి పక్కా ప్లాన్ వేసి స్వాతికి తీవ్ర మానసిక, వేధింపులు.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని దీపు బ్లడ్ బ్యాంకులో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న స్వాతిని అక్కడే పని చేస్తున్న కిరణ్ ప్రేమ పేరుతో మోసం చేశాడు. కిరణ్ ఆల్రెడీ భారతి అనే యువతి తో ప్రేమలో ఉన్నాడు. ఆ విషయాన్ని కప్పిపుచ్చి భారతి తోనూ, ఇటు స్వాతి తోను ప్రేమయనం సాగించాడు ఇద్దరు ఒకచోట కలిసినప్పుడు స్వాతిని, తీవ్రస్థాయిలో స్వాతిది, తప్పయినట్లు ప్రవర్తించడంతో స్వాతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఉండగా, కచ్చితంగా అరుణ్తో బ్రేకప్ చెప్పాలని లేకపోతే అందరితోనే ఈ విషయం చెప్పి పరువు తీస్తానని ల్యాబ్ వద్దకు వచ్చి గొడవ చేస్తానని భారతి బెదిరించడంతో, కిరణ్ కూడా అలాగే వత్తాసు పలకడంతో, ఆవేదన వ్యక్తం చేసిన స్వాతి. రూమ్ కు వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. పూర్తిస్థాయిలో లోతుగా విచారణ చేసిన రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ నిందితులిద్దరిని రిమాండ్కు పంపించారు. స్వాతి తల్లిదండ్రులకు భరోసాని ఇచ్చారు ఏ అవసరం వచ్చినా తాను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని వారికి భరోసాని ఇచ్చారు.

## అసాంఘిక కార్యకలాపాలకు ప్రజల దూరంగా ఉండాలి.

### - పట్టణ సిఐ నగేష్ బాబు.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని వడ్రపాలెం గ్రామంలో మంగళవారం పట్టణ నగేష్ బాబు తన సిబ్బందితో కలిసి గ్రామంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానితుల ఇళ్ల వద్ద గుట్కా, అక్రమ కర్ణాటక మద్యం అమ్మకాలు, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై సోదాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐ నగేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. గుట్కా, మట్కా, కర్ణాటక మద్యం అమ్మకాలు వంటి చెడు కార్యకలాపాల వలన కలిగే అనర్థాలను ఆయన ప్రజలకు వివరించారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా పండుగ జరుపుకోవాలని గ్రామ ప్రజలకు పట్టణ సీఐ నగేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముందస్తు వినాయక చవితి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పురాణ ఇతిహాసాల మేరకు విఘ్నానం తొల గించి, సుఖ సంతో షాలు, మానవాళికి జ్ఞానాన్ని అందిస్తూ ప్రథమ పూజలం దుకొని, మహాభారత గ్రంథకర్త వినాయకుడు అని, దేశ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు దేశ స్వాతంత్ర పోరాటంలో దేశ ప్రజలందరినీ ఏక తాటి పై నిలిపిన వినాయక చవితి హిందువులందరికీ అత్యంత ప్రశస్తమై నదని పీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక పీవీఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల పూలమాలలతో అలంకరించి, మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు పలు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుని ఆకృతిలో విద్యార్థులు మానవహారం గా నిలచి చేసిన విన్యా సాలు ప్రత్యేకంగా నిలిచాయి. గణనా ధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను విద్యార్థులకు అందించి, వినాయక చవితి విశిష్టతను ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, పాట చాలా ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి..



రొళ్ల మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా రొళ్ల మండల పరిధిలోగల గొల్ల హట్టి గ్రామానికి చెందిన మారన్న(35) అను వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న సంబంధిత విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఎంతో పవిత్ర మైన పండుగని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలియజేశారు.

## విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి



తనకల్లు ,మేజర్ న్యూస్ : తనకల్లు కు చెందిన చంద్రశేఖర్ (చందు) (28) మంగళవారం మండల పరిధిలోని ఉస్తినిపల్లిలో విద్యుత్ కంభం ఎక్కి విద్యుత్ పనులు చేస్తుండగా షాక్ కు గురై విద్యుత్ స్తంభం పైనే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఉస్తిలి పల్లి వద్ద మామిడి తోటలో విద్యుత్ స్తంభంపై పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిం ది. మృతుడు చెందు ను లైన్మెన్ షఫీ కరెంటు పనిచేయిం చుటకు తీసుకెళ్లినట్లు బంధువులు తెలి పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చందు మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# దివ్యాంగుల మీద కనికరం లేని ప్రభుత్వం

### మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల మీద కూడా కనికరం లేదని నిర్దాక్షిణ్యంగా వాళ్ల పింఛన్లు తొలగిస్తున్నారని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. మంగళవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అధికారం రాకముందు పింఛన్లు పెంచుతామని హామీలు గుప్పించి ఉన్న పింఛన్లను తొలగించడం క్షమించరానిదన్నారు. ఓ చేత్తో పింఛన్ల సొమ్ము పెంచినట్లే పెంచి మరో చేతితో కోతలు పెట్టి కడుపు కొట్టడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మందికి పింఛన్లు తొలగించి సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి పింఛను సొమ్ము రాదని మీ పింఛను రద్దు అయిందంటూ నోటీసులు ఇస్తున్నారంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. అనంతపురం జిల్లాలో 9601 మంది దివ్యాంగుల పింఛన్లను తొలగించారన్నారు. ఒక్క అనంతపురం నగరంలోనే 1008 మంది దివ్యాంగులకు పింఛన్లు తొలగించినట్లు నోటీసులు ఇచ్చారన్నారు. అనంతపురం జిల్లా తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు తొలగించడంతో ధర్నాలు చేస్తుంటే కళ్ళు ఉండి కబోదిలా ప్రభుత్వము వ్యవహరిస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసేవారన్నారు. గత ఐదేళ్లలో ఒక్క పింఛను కూడా తొలగించ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పింఛన్ల కోతల ప్రభుత్వముగా మారిందన్నారు. అర్హత ఉన్న చాలా మందికి పింఛన్లు తొలగిస్తున్నారంటే ప్రభుత్వం వైద్యుల మీద కూడా ఒత్తిడి తీసుకొని వచ్చి పింఛన్లు తగ్గించాలని చెప్పడం వల్లే ఇదంతా జరుగుతోందన్నారు. సదరం ద్వారా వైద్యులు నిర్ధారించిన మేరకు ఇప్పటికే వికలత్వ సర్టిఫికెట్ ఇచ్చారని మళ్లీ వారికి వికలత్వం లేదంటూ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరుసుకొని దివ్యంగులందరికీ పింఛన్లు ఇవ్వాలని లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వినాయక చతుర్థి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### గణేష నిమజ్జనానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు

### తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, సీఐ మహానంది, ఎంపీడీవో రవి ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా వినాయక చతుర్థి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన వినాయక చతుర్థి, నిమజ్జన శాంతి సమావేశాన్ని నిర్వహించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిపించడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. వినాయక విగ్రహాలు, మండపాల వద్ద పాటించాల్సిన జాగ్రత్తల పట్ల అవసరమైన పర్యవేక్షణ ఉండాలని ఎంపీడీవోరవి ప్రసాద్ చెప్పారు. అర్బన్ సీఐ మహానంది మాట్లాడుతూ గణేష నిమజ్జనం జరిగే రోజుల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, పంచాయతీ, అగ్నిమాపక అధికారుల అవసరమైన ఏర్పాట్లపై ముందస్తు పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గవి మఠం సహాయ కమిషనర్ కె. రాణి, ఎన్నికల విభాగం సహాయకులు అశ్వర్థ, వీఆర్వోలు పెన్నోబులేష్, గోపాల్, ఉల్లిగప్ప, రాధమ్మ, అరుణ, సంధ్య, షెక్షావలి, లాల్ బాషా, అగ్నిమాపక, విద్యుత్, అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ గోపురం కలశస్థాపన

### కలిశం వితరణ చేసిన యువశక్తి కంప్యూటర్ డైరెక్టర్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో శ్రీదుర్గమ్మ ఆలయ గోపురానికి మంగళవారం కలిసి స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కొంగుబంగారంగా కొలిచే దుర్గమ్మ ఆలయానికి గోపుర కలశం ఏర్పాటుకు ఎర్రగుంట నివాసి గుంతకల్ యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్, సమాజ సేవకులు జయన్న రూ. 15వేలు విలువ చేసే కలశాన్ని ఆలయానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన కలిసస్థాపన మరియు ప్రత్యేక పూజా కార్యక్రమంలో జయన్న కుటుంబ సభ్యులతోపాటు మాజీసర్పంచ్ శివలింగ అనేకమంది గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కన్నుల పండువగా మారెమ్మ జాతర



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో మారమ్మ జాతర కార్యక్రమం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. ప్రతి సంవత్సరం శ్రావణం మాసం తర్వాతవచ్చే మొదటి మంగళవారం ఆనవాయితీగా జరిగి మారెమ్మ జాతరలో అనేక మంది గ్రామ ప్రజలు బోనాలతో గ్రామ పురవీధుల గుండా మారెమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దేవత మూర్తిని చూడముచ్చటగా ఏర్పాటు చేసిన అలంకరణ అందర్నీ ఆకట్టుకుంది. గ్రామ ప్రజలు కొబ్బరికాయలు బోనాలను సమర్పించి వారి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు.



## రైతే రాజు అనేపదం నేటి నాగరికతలో కనుమరుగయిపోతోంది

### దేశానికి వెన్నెముక లాంటివాడు రైతు

పామిడి, మేజర్ న్యూస్ : నేటి సమాజంలో రైతు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలు రైతు పండించిన పంటకు తాను గిట్టుబాటు ధర నిర్ణయించుకోలేక పోతున్నాడు. అదేవిధంగా అతివృష్టి, అనావృష్టి కారణం చేత రైతు చాలా ప్రధాన సమస్యలు ఎదుర్కొంటున్నారు. పండినటువంటి పంట చేతికి వచ్చేదాకా నమ్మకం లేదు. ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతు సమాజానికి వెన్నెముక, తమ తమ పొలాలలో అవిశ్రాంతంగా శ్రమిస్తూ పంటలు పండిస్తూ పశువులు పెంపకంలో ఉన్నారు. అనూహ్య వాతావరణం, చీడపీడలు, మార్కెట్ ఒడిదొడుకులు వంటి సవాళ్లను రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారి కృషి మరి అంకితభావం కమ్యూనిటీలకు స్థిరమైన ఆహార సరఫరాలను నిర్ధారిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు మరియు జీవన ఉపాధిని నిలపెట్టడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు సామర్థ్యం మరియు ఉత్పాదక కథను పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నారు. వ్యవసాయం కేవలం వృత్తి కాదు తరతరాలుగా వస్తున్న జీవన విధానం రైతులు భూమి కోసం శ్రద్ధ వహిస్తారు. భవిష్యత్తు కోసం వనరులు సంరక్షించడానికి స్థిరమైన వ్యవసాయాన్ని అభ్యసిస్తారు. వారి కీలకమైన సహకారం ఉన్నప్పటికీ తరచుగా ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రపంచానికి ఆహారం అందించడంలో రైతులు ముఖ్యమైన పాత్ర కోసం సమాజం వారికి కృతజ్ఞతతో రుణపడి ఉంటుంది.

## మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజిద్దాం



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించేలా మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించాలని భారతీయ జనతా పార్టీ సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం భక్తులకు 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పండుగ పేరుతో పర్యావరణాన్ని పాడు చేయడం తగదన్నారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పండుగ పర్వది నాలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, పలు వినాయక ఉత్సవ సమితి సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## 18 గ్రామాలకు వినాయక విగ్రహ ప్రతిమలను వితరణ చేసిన ఉప సర్పంచ్ డిక్కి బాబు

**తలుపుల,మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల ప్రజలు వినాయక చవితి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపు కోవాలని.. ప్రజలం దరూ సంతోషాలతో సంవత్సరమంతా గడపాలన్న కోరికతో.. గణనాథుడిని ప్రతి కుటుంబం పూజించాలని ఆకాంక్షిస్తూ మండ లంలోని 18 గ్రామా లకు రూ రూ. 10 వేలు చొప్పున వినా యక విగ్రహ ప్రతిమల కొనుగోలుకు వైఎస్ ఆర్సిపి సేవాదళ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ , తలుపుల ఉప సర్పంచ్ డిక్కీ బాబు (కృష్ణారెడ్డి) మంగళవారం వితరణ గావించారు. బలిజిపేట 1.కు 20,000 వేలు, బలిజిపేట 5,000 వేలు, వేపమాని పేట పంచాయితీకు రూ. 20 వేలు, ఎస్సీ కాలనీ కు రూ.15 వేలు, ఎస్సీ కాలనీ 2 కు రూ.10 వేలు, ఎస్సీ కాలనీ 3. కు రూ.10 వేలు, బురుజు పల్లికు 10 వేలు, బురుజు పల్లి 2 కు 10 వేలు, ఎగువపేట కు 10 వేలు, ఎస్టీ కాలనీ కు 10 వేలు, కుమ్మర కుంట కు 10 వేలు, బీసీ కాలనీకు 10 వేలు, కుమ్మర పేట కు 10 వేలు, యార్రసాని పల్లి కు 10 వేలు, మామిడి వాండ్లపల్లి కు రూ. 10 వేలు, తుపల్లి హరిజనవాడ కు రూ.10 వేలు, కొరుగుట్ట పల్లి కురూ 10 వేలు, కొవ్వూరి వాండ్లపల్లి కు 5,000 వేలు చొప్పున అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణనాథుని విగ్రహ కమిటీ సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమా నులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినూత్నంగా వినాయకుని విగ్రహం

### సబ్బులు, షాంపులు, కంఫర్టతో తయారీ



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పండుగలలో వినాయక చవితి ఒకటి. ఈ పండుగకు వివిధ రూపాలలో నిర్వాహకులు వినాయకుని ప్రతిమలను కొలువుతీర్చి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేస్తుంటారు. అందులో భాగంగానే అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో నాగతేజ సబ్బులు, షాంపులు,కంఫర్ట్తో వినూత్నంగా వినాయకుని విగ్రహం తయారు చేశారు. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని మంజు థియేటర్ సమీపంలో నివాసం ఉం టున్న నాగతేజ అనే యువకుడు ప్రతి ఏడాది వినూత్నంగా వినాయకుని విగ్రహా లను తయారు చేసి భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది సబ్బులు, షాంపులు, కంఫర్ట్ ప్యాకెట్లుతో వినాయక విగ్రహాన్ని తయారు చేశారు. ఈ విగ్రహం తయారీకి 400 సింతాల్ సబ్బులు, 800 సంతూర్ సబ్బులు, 200 లక్స్ సబ్బులు, 200 చిక్ షాంపు, 200 వాటిక షాంపులు వినియోగించారు. ఇందుకు సుమారు రూ.30వేలు వరకూ ఖర్చు చేసినట్లు తెలిపారు. వేలాది రూపా యలు ఖర్చు చేసి వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం వల్ల ఖర్చులు పెరిగిపోతాయన్నారు. డబ్బులు వృధా చేయడం ఇష్టం లేకనే ఇలా తిరిగి వినియోగించుకునేలా వస్తువులతో వినాయకుని విగ్రహాలను తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు నాగతేజగౌడ్ తెలిపారు. 15రోజుల్లో ఈ విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు. సబ్బులు, షాంపులు భక్తులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో హేమావతి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో మేనేజర్ గావిధులు నిర్వహిస్తూ తిరుపతికి బదిలీపై వెళు తున్న రవీంద్ర నాయక్ ను మంగళవారం హేంజేరు సిద్దేశ్వర స్వామి దాసోహ కేంద్రం వద్ద స్థానిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ఖాతాదారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ మురళీకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ నరేంద్రబాబు, సాయిప్రసాద్, క్యాషియర్ సత్యనారాయణ రెడ్డి, ఆఫీస్ అసిస్టెంట్ కొర్రేవు తిప్పేస్వామి, శశికుమార్ లతోపాటు నాయకులు డాక్టర్ శివానంద్, కోఆప్షన్ మెంబర్ రసూల్ బాషా, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోవిందరాజు, రవీంద్ర గుప్తా, నాగరాజు, బిడి మూర్తి, రిటైర్డ్ హెచ్ఎం లింగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ



బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన హేమావతి ప్రాంత రైతులకు ఖాతాదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రవీంద్ర నాయక్ సేవ చేశారని కొనియాడారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

## అర్హులైన దివ్యాంగుల పింఛన్లు పునరు ద్ధరించాలి... సిపిఎం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వం చేపట్టిన రీ వెరిఫికేషన్ కారణంగా పింఛన్లు కోల్పోయిన అర్హులైన దివ్యాం గులకు పరిస్థితి గుర్తించి సత్వరమే పింఛన్లను పునరుద్ధ రించాలని సిపిఎం నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. ఇటువంటి ఆసరా లేని అర్హులైన దివ్యాంగులు నష్ట పోకుండా సత్వరమే వారికి న్యాయం జరిగేలా సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ను చేయా లన్నారు. పింఛన్లు నిలిపివేయడంతో అనారోగ్యాలకు గురి అయిన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, రోజువారి అవసరాలు, వైద్య ఖర్చులకు సొమ్ము లేక అప్పుల పాలవుతున్నారన్నారు, దివ్యాంగుల వెతలు గుర్తించి అర్హులైన దివ్యాంగు లందరికీ పింఛన్ల పునరుద్ధరించాలని వారు కోరారు. అర్హులైన దివ్యాం గులకు న్యాయం జరిగే వరకూ పోరా టాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ అధ్య క్షులు బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నియామకాల్లో ప్రతిభావంతులకు న్యాయం చేయండి

**- ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ -2025 లో వివిధ సబ్జెక్టులకు అర్హత సాధించిన అభ్యర్థులకు పోస్టులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎం ఈ ఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కి, డిఎస్సీ నియామకాల కన్వీనర్ కృష్ణారెడ్డి కి ఆన్లైన్ ద్వారా వినతి పత్రం ఆయన పంపించారు. ఈ మెగా డీఎస్సీలో పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే సమయంలో ఖాళీలు ఎక్కువగా ఉన్న ఎస్జిటి పోస్టుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఐతే చాలామంది తొలి ప్రాధాన్యత ఇచ్చిన ఎస్జిటి పోస్టుతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు కూడా అర్హత సాధించారన్నారు. ఇటువంటి ప్రతిభా వంతులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో తప్పకుండా పోస్టు ఎంపిక చేసుకునే అవకాశాన్ని ఇచ్చి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## పేద మహిళ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ నిత్యసురభి చారిట బుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్స న్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి, ట్రస్ట్ సభ్యురాలు సౌదామని చేతుల మీదుగా పేద ఒంటరి మహిళలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. వినాయక చవితి శుభాకాంక్షలుతో పాటు ట్రస్టు సభ్యురాలు సౌదామణి వారి కుమార్తె గౌరీ పుట్టినరోజు అలాగే ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ, బద్రీనాథ్ కుమారుడు శ్రేయష్ పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం పుట్టినిల్లు ఆశ్రమంలో రెండు నెలలకు సరిపడా 35 రకాల వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ను ఒంటరి మహిళ అంజనమ్మకు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అంజనమ్మ భర్త అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ముగ్గురు కుమార్తెలు ఉన్న అంజనమ్మ ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. కుటుంబ పోషణ భారమై ఉన్న పరిస్థితులలో గమనించి వారికి సహాయం అందించామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లక్ష్మి, సుమిత్ర, కావ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాలకు ఉచిత విద్యుత్ నిర్ణయం శుభ పరిణామం..

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా ప్రభుత్వం సహకారం అందించడం శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక పాతూరు అమ్మవారి శాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ప్రభుత్వం దృష్టికి సింగిల్ విండో పద్ధతిలో గణేష్ మంటపాల కు అనుమతులు ఇవ్వాలని, ఎలాంటి రుసుములు తీసుకోకూడదని, స్థానిక గణేష్ ఉత్సవ సమితులతో సమన్వయం చేసుకోవాలని, అలాగే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని 4 అంశాలను తీసుకెళ్లగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనిందని, ఇందుకు ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి ఎస్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి సి ఆర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ పోగుల కుమారయ్య, కోశాధికారి విశ్వనాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు దేవరకొండ కౌసల్య, గోపీనాథ్ లు అన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు గోకరాజు గంగరాజు, అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ లు విశేష కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.

## కాలుష్య రహిత వినాయక చవితిని జరుపుకుందాం..

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీలో ఆధ్వర్యంలో కురుగుంట గ్రామంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ ప్రాంతమైన కురుగుంట గ్రామం లో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు, ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయి. నీటిలోని జల ప్రాణులను కూడా హరిస్తాయని.




పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల ప్రత్యక్షంగాను పరోక్షంగాను మనిషి జీవన వైవిధ్యాలలో అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రోళ్ళ భాస్కర్ ,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ కార్యదర్శి కే .మహేంద్ర, సోనీ, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటరీ జే. బాలాజీ ,మై భారత్ వాలంటరీ కురబ దివ్య తేజ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తేజస్విని పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా మెను సవరణ చేయాలి

**-రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రికి జిల్లా ఎస్సీ వసతి గృహాల వార్డెన్ల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెను సవరణ చేపట్టాలని మంగళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ, దివ్యాంగుల శాఖ మంత్రి డోలా వీరాంజినేయస్వామికి స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో జిల్లా ఎస్సీ వార్డెన్ల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాము నాయక్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రకటించిన మెను ప్రకారమే ప్రస్తుతం వసతి గృహాల్లో అమలు చేస్తున్నారని, ఆ ధరలకు అనుగుణంగా మెను అమలు చేయాలంటే ప్రస్తుతం నిత్యవసర ధరలు భారీగా పెరగడంతో వార్డెన్లపై భారం పడుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వసతి గృహాల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు వేయడానికి 8 సంవత్సరాల క్రితం ఇచ్చిన ల్యాప్టాప్లు ఇవ్వడంతో ప్రస్తుతం పాతవి కావడంతో సరిగ్గా పనిచేయడం లేదని... వసతి గృహాలకు కొత్త ల్యాప్టాప్లు, బయోమెట్రిక్ పరికరాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో గ్రేడ్ 1 వార్డెన్ల పదోన్నతులు 10 పోస్టులు ఖాళీ ఉన్నాయని, అర్హులైన వార్డెన్లను పదోన్నతులు కల్పించి ఖాళీలను పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో చాలా వసతి గృహాల్లో నాల్గోవ తరగతి సిబ్బంది ఇద్దరు చొప్పున మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, ముగ్గురు చొప్పున నియమించేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రి వీరాంజనేయస్వామిను వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరాంజినేయులు, ట్రెజరర్ బాబు, సహాయ కార్యదర్శి పి.నాగార్జునరెడ్డి, జి.నందమోహన్రెడ్డి, వార్డెన్లు లక్ష్మీనారాయణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించండి



**-మంత్రి డోలా వీరాంజినేయస్వామికి దళిత సంఘాల విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేయలని జిల్లా కేంద్రంలో విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజినేయస్వామికి మంగళవారం స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో జిల్లా దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కురుగుంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెకుల షెడ్యులో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని, అదనపు నిర్మించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులు జ్వరం, సీజనల్ విద్యార్థులు మందులు ఇవ్వడానికి వైద్య పర్యవేక్షణలేదని, వైద్య సిబ్బందిని నియమించాలని మంత్రిని కోరారు. పాఠశాలల్లో పరిశుభ్రత లోపించిదని, ఫలితంగా విద్యార్థుల అనారోగ్యాల భారిన పడుతున్నారని, తగిన పారిశుద్య సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యార్థులకు సంఖ్యగా పాఠశాలలకు అవసరమైన సెక్యూరిటిగార్డులు,వంటమనిషిలను తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని, మెయింటెన్స్ నిధులు మంజూరు చేయాలని కోరారు. అదనపు గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెను బిల్లులను పెంచాలని, అదనపు భవనాలు నిర్మించాలని కోరారు. ఈ సమస్యలపై మంత్రి సానులకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న, అప్పా కమిటి అధ్యక్షులు బంగి ఓబులపతి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్, దళిత నాయకులు బడిగి రాజు, రామాంజినేయులు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర సొసైటి అదనపు సెక్రటరి సునీల్రాజ్కు వినతిపత్రం అందచేసిన జిల్లా దళిత విద్యార్థి సంఘాల నాయకులు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ గురుకుల పాఠశాలలోనే వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసి పేద దళిత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని రాష్ట్ర సొసైటి అదనపు సెక్రటరి సునీల్రాజ్కు జిల్లా దళిత విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలో డిసిపో కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 10వ తరగతి, ఇంటర్మీడియేట్ చదువుకున్న పేద విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక ఉన్నత విద్య అయిన డిగ్రీ, ఇంజనీరింగ్లాంటి కోర్సులు చదవలేక విద్య దూరమవుతున్నారని డైరెక్టర్ వివరించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో డిగ్రీ,ఇంజనీరింగ్ కోర్సులు ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతారని డైరెక్టర్కు వివరించారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ జనాభా అధికమని, విద్యార్థులకు అనుగుణంగా గురుకుల పాఠశాలల్లో సీట్లు లేకపోవడంతో ఎస్సీ పేద విద్యార్థులు డబ్బులు వెచ్చించి చదివించుకోలేని పరిస్థితుల్లో తల్లితండ్రులు ఉన్నారని, ఆధనంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని డైరెక్టర్ను కోరారు. పాఠశాలల్లో పనిచేసే సెక్యూరిటి గార్డులకు, పారిశుద్య కార్మికులకు ప్రతి నెల కనీస వేతనాలు సక్రమంగా అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ క్రమంగా తప్పకుండా ఏజెన్సీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ను వారు కోరారు. ఆయన సానుకూలంగా స్పందింస్తూ.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జేన్నే చిరంజీవి,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదు ప్రసాద్ , అప్పా టీమ్ జిల్లా అధ్యక్షులు మద్దెల చెరువు వెంకీ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ ఉపకారవేతనాలకు ఎంపిక కోసం

# దివ్యాంగ విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

**- ఏడి జి.అర్చన**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలకు ఎంపిక కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్దుల సంక్షేమ ఏడి జి.అర్చన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు 9,10 తరగతులు (ప్రీ మెట్రిక్), ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు (పోస్ట్మెట్రిక్), గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా డిప్లోమా ,ఆపై ఉన్నత విద్య చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. స్కాలర్షిప్స్.జీవోవి.ఇన్ అనే ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని ఏడి తెలియజేశారు. 8,9 తరగతుల దివ్యాంగ విద్యార్థులు ఆగష్టు 31 లోపు, పోస్టుమెట్రిక్, ఉన్నత విద్య చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఏడి తెలిపారు. జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఏడి అర్చన తెలిపారు.

## జిల్లాకు చేరుకున్న 2,269 మెట్రిక్ టన్నుల ఎరువులు

**-పరిశీలించిన ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగర శివారులోనే రైల్వే వేగన్లకు చేరుకున్న 2,269 మెట్రిక్ టన్నుల ఎరువులను వ్యవసాయ శాఖ అనంతపురము డివిజన్ ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ కంపెనీకి చెందిన 14:35:14 ఎరువు 1111మెట్రిక్ టన్నులు, 20:20:0:14ఎరువు 1158మెట్రిక్ టన్నులు మొత్తం2,269 మెట్రిక్ టన్నులు వచ్చాయని ఏడిఏ తెలిపారు. వచ్చిన ఎరువులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్కు 36 టన్నులు, ప్రైవేట్ డీలర్లకు 2,233 టన్నులను సరఫరా చేయనున్నట్లు ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలిపారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సామాజిక సేవకురాలు మధర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని నగరంలోని పలు ఆస్పత్రుల్లో వైఎస్ఆర్సీపీ క్రిస్టియన్ మైనారిటి సెల్ జిల్లా అధ్యక్షులు వైపి బాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా సామాజానికి అందించిన సేవలు ఎనలేనివని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మా వంతుగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మనషే, అబ్రహం, జాకోబయ, సాల్మన్రాజ్, అనిల్కుమార్, బుజ్జిబాబు, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకొండయ్య పల్లి వ్యక్తి అనుమానాస్పద మృతి

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని చిల్లకొండయ్య పల్లి గ్రామంలో ఆరవేటి నాగరాజు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. మంగళవారం ఉదయం తన ఇంట్లోనే విగతజీవుడైన నాగరాజును చూడటంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**-రూ. 17 లక్షల విలువచేసే ఎరువుల విక్రయాలను నిలి పివేత**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో మంగళవారం ఎరువుల దుకాణాలలో విస్తృత తని ఖీలు నిర్వహించి, రెండు దుకాణాలలో వెలుగు చూసిన స్టాక్ వివరాల వ్యత్యాసాల కారణంగా సుమారు 17, 84, 210 రూపాయల విలువ చేసే ఎరువుల విక్ర యాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ శాఖ కదిరి ఏడిఏ సనావుల్లా, తాసిల్దార్ నారాయణస్వామి, ఏవో రవీంద్ర తెలి పారు. దుకాణ దారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులను గురి చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున రాష్ట్రవ్యా ప్తంగా అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా దుకాణాలలో స్టాక్ వివరాలు, రికా ర్డులు పరిశీలించడం జరిగిందని, రెండు దుకాణాలలో రికార్డు లకు స్టాకు మధ్య ఉన్న వ్యత్యాసం కారణంగా సుమారు రూ.18 లక్షల విలువ చేసే ఎరువుల విక్రయాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఎరువుల విక్ర యాలను ఎప్పటి కప్పుడు ఈ పోస్ మిషన్ ద్వారా నమోదు చేయాలని, అనుమతి లేని ఎరువులను విక్ర యించిన కఠిన చర్యలు తీసుకుం టామని, యూరియా కొరత ఉన్నందున ఒక్కో రైతుకు మూడు బస్తాలలోపు విక్ర యించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎరువుల విక్రయాలను నియం త్రించడానికి తనిఖీ చేయడానికి ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## సురక్షితంగా. ప్రశాం తంగా వేడుకలు నిర్వ హించాలి

**-ఎస్సై జయరాం నాయక్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :వినాయక చవితి వేడు కలను గ్రామ స్తులు ఐకమత్యంతో సురక్షి తంగా, ప్రశాం తంగా నిర్వహించుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన, ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన చర్యలు తీసుకుంటామని పట్నం ఎస్సై జయరాం నాయక్ తెలిపారు. మంగళవారం పట్నం స్టేషన్ పరిధిలో ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలు నిర్వ హిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసు కోవాలని, చెరువులు కుంటల వద్దకు చిన్న పిల్లలను తీసుకొని వెళ్ళరాదని, ఇత రులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాం తంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.




## అనంతపురం నగర శివారులో ఇంట్లో దొంగతనం సుమారు 8 తులాల బంగారం తీసుకెళ్లారని, బాధితుల ఫిర్యాదు

పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్న రూరల్ పోలీసులు.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని ఆదర్శనగర్ లో ఆటో డ్రైవర్ ఇంట్లో గత రాత్రి గుర్తుతెలియని దొంగలు పడి ఇంట్లో ఉన్న వస్తువులు దొంగలించినట్లు బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. బాధితుడు ఇంట్లో లేని సమయంలో అర్ధరాత్రి , ఇంట్లోకి దొంగలు చొరబడి సుమారు ఎనిమిది తులాల ఎత్తుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలియజేశారు.

## ప్రత్యేక గౌరీ వ్రత పూజలో పాల్గొన్న భక్తాదులు..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రములలో ఒకటైన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం మరియు ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం మరియు వినాయక చవితి పండుగ సందర్భంగా..ప్రత్యేక గౌరీ పూజ మరియు గౌరీ వ్రతం నిర్వహించారు ఈ పూజలో భక్తులు భక్తిశ్రద్ధలతో గౌరీమాతను పూజిస్తూ..ఫలం, పుష్పం, నైవేద్యం అమ్మవారికి సమర్పించి భక్తిశ్రద్ధలతో గౌరీమాతను కొలుస్తూ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతరం జిల్లా పర్యటనకు వచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డొలా వీరాంజనేయులు ను రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ మంగళవారం జిల్లాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వం కలిశారు. అనంతరం మాలల సంక్షేమ అభివృద్ధి అలాగే జరుగుతున్న అన్యాయాలపై చర్చించినట్లు తెలిపారు.

## గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**- చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చర్యలు - సిఐ శివగంగాధర్ రెడ్డి**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గణేష్ పండుగను శాంతియుతంగా భక్తి పర్వంతో జరుపుకోవాలని మండల ప్రజలకు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన రూరల్ పోలీస్ స్టేషన్లో మండపాలకు ఆన్లైన్లో అనుమతులు పొందిన నిర్వహణకులకు స్టేషన్ నందు అనుమతి పత్రాలు మంగళవారం అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సంతోషంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అయితే మండపాల వద్ద ఎవరైనా మద్యం సేవించి, అశాంతి కలిగించే నినాదాలు, భక్తి వ్యతిరేక పాటలు నిషేధించాలన్నారు.రాత్రి సమయంలో 10గం దాటిన డీజే సౌండ్ బాక్సులు నిషేధం అన్నారు. క్రమశిక్షణ పాటించి పోలీసులు సూచించిన మార్గాలను అనుసరించాలన్నారు.నిమజ్జన సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా మండపాల నిర్వహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.





## ప్లాస్టిక్ మహమ్మారిని తరిమేద్దాం...

**మట్టి వినాయకుల ఉచిత పంపిణీలో కమిషనర్ బాలస్వామి..**

**వందలాది మట్టి విగ్రహాలు పంపిణీపై ప్రెస్ క్లబ్, జాప్ కమిటీకి అభినందనలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రజల్లోకి చొచ్చుకునిపోయి ప్రాణాలను క్యాన్సర్ రూపంలో కబళించే స్థాయికి చేరిన ప్లాస్టిక్ మహమ్మారిని అందరి సహకారంతో తరిమేద్దామని అనంత నగరపాలక కమిషనర్ బాలస్వామి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురం నగర కేంద్ర ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ సంయుక్తంగా వందలాది మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై విలువైన సందేశాన్ని అందించారు. కాయగూరల బండి నుండి మొదలు.. టీ స్టాల్ వరకు ప్లాస్టిక్ ఏవిధంగా రూపాంతరం చెంది ప్రజల్లోకి వెళ్తుందో చక్కగా వివరిస్తూనే ప్లాస్టిక్ అంతం చేయడానికి పరిష్కారం కూడా స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వినాయక చవితి రోజు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించుకోవడం వల్ల సకల శుభాలు సిద్ధించడంతోపాటు పర్యావరణానికి మేలు చేసిన వారవుతారని గుర్తు చేశారు. ఈ విధంగా మట్టి వినాయకుడిని పూజించడం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూనే, ప్రతిష్టాత్మకంగా ఈ మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన అనంతపురం ప్రెస్ క్లబ్ కమిటీ, జాప్ కమిటీకి కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జర్నలిజం వృత్తిలో మంచి ప్రతిభ కనబరుస్తూ సీనియర్లుగా గుర్తింపు పొందిన పలువురు జర్నలిస్టులను, ఫోటోగ్రాఫర్లను కమిషనర్ చేతుల మీదుగా కమిటీ సభ్యులు సన్మానించారు. అలాగే ఇటీవల నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనంతపురం నగర కమిటీ సభ్యులను పలువురు సత్కరించారు. కార్యక్రమంలో జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్, జిల్లా అధ్యక్షుడు బండి భాస్కర్, నగర అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి కుంచపు భాస్కర్, సహాయ కార్యదర్శి యనుమల కుల్లాయప్ప, కోశాధికారి సీ.హరికృష్ణ, అనిల్, వంశీ, సుధాకర్, రఘు, కోనంకి రవి తదితరులు పాల్గొన్నారు.









## రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలో అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) మొదటి సంవత్సరం చదువుచున్న డి. గౌసియా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించటం జరిగింది. జిల్లా స్థాయిలో ఈ నెల 23 న నిర్వహించిన క్విజ్ పోటీలో గౌసియా 2వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన సందర్భంగా బాలికకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి మరియు ప్రాంతీయ పర్యవేక్షక అధికారి వెంకట రమణ నాయక్ బహుమతి సాధించిన గౌసియా ను, తాడిపత్రి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు. సెప్టెంబర్ నెలలో జరిగే జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో ఈ బాలిక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.

# ఐకమత్యాన్ని తీసుకొచ్చే పండగే వినాయక చవితి

**- బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలు పంపిణీ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ప్రజలందరి ఐక్యమత్యాన్ని తీసుకొచ్చే పండగే వినాయక చవితి అని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కణంపల్లి చిరంజీవి రెడ్డి పేర్కొన్నారు.

నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గ ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి హాజరై ప్రజలకు ఉచితంగా మట్టి గణపయ్యలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హౌసింగ్ బోర్డ్ లో అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయకుడిని పంచడం అభినందనీయమన్నారు. వినాయక చవితి దేశవ్యాప్తంగా కులాలకి మతాలకి అతీతంగా చేసుకునే ఏకైక పండుగ అన్నారు.ఆనాడు బాలగంగాధర్ తిలక్ దేశవ్యాప్తంగా వీధిలో ఉన్న ప్రజలు ఒక కుటుంబముగా కలిసి పోవాలంటే అన్ని మతాలు కలిసి చేయాలని, అలాంటి కలిసి చేసే పండుగ వినాయక చవితి వారు ప్రారంభించారన్నారు. నేడు వీధుల్లో అందరూ ఐక్యంగా వినాయకుని విగ్రహం పెట్టి కుటుంబ సమేతంగా పూజలు చేసి ఐదు రోజులు పాటు నిత్య పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ప్రజల మధ్య ఒక ఐకమత్యాన్ని తీసుకుచ్చే పండుగ వినాయక చవితిని అన్నారు. ఈ వినాయక చవితి రోజు దేశ ప్రజలందరూ సుఖంగా ఉండాలని, భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం ప్రపంచంలోనే విశ్వ



గురువు స్థాయికి వెళ్లే విధంగా దేశ ప్రజలందరూ కూడా శ్రమించే శక్తి ఆ వినాయకుడు ఇవ్వాలని , అందరూ కలిసికట్టుగా ఉండాలని, ముఖ్యంగా నరేంద్ర మోడీ గారు చెప్పినట్లు స్వదేశీ వస్తువులను తీసుకొని దేశ ఆర్థిక మూలాలను మెరుగుపరిచే విధంగా మన స్వశక్తి మీద మనం నిలబడే విధంగా ప్రజలందరూ కూడా స్వదేశీ వస్తువులు కొనాలని వారు తెలిపారు. హౌసింగ్ బోర్డ్ ఎల్ఐజి , ఎం ఐ జి స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి మట్టి వినాయకులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మారుతి గోవింద్, ఈశ్వర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, మల్లేశ్వరి మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్, చక్రధర్ యాదవ్, సాయి వివేక్, చంద్రమోహన్ రెడ్డి, లాలెప్ప నాగేంద్ర రంజిత్, కుల్లాయప్ప, రవి, ఆనంద్, తిరుమలరెడ్డి, పోగుల కుమారయ్య, రాజశేఖర్, శివ, రాజేష్ అని పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## టిడిపి, వైసిపిల మధ్య వేడెక్కిన రాజకీయ వాతావరణం

### నాయకులు మధ్య పరస్పర ఆరోపణలు

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండలంలో మూడు రోజుల క్రితం టిడిపి వైసిపి నాయకుల మధ్య హస్నేన్ పురం లో జరిగిన దాడికి టిడిపి నాయకుడు బాబు రెడ్డి, వైసీపీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి మధ్య జరిగిన ఘర్షణలో భాగంగా మంగళవారం ఎంపీపీ ప్రెస్ మీట్ కు ఏర్పాట్లు చేశారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు ప్రెస్ మీట్ ను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ మాట్లాడుతూ చిలమ త్తూరు సెజ్ భూము ల్లో టిడిపి నాయకుడు నాగరాజు అక్రమాలకు పాల్పడ్డాడంటూ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. మరో వైపు వైసిపి కార్యా లయం సమీపంలో రోడ్డుపై ఆందోళనకు దిగారు టిడిపి నాయ కులు, మా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టకూడదా అంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వైసిపిఎంపీపీ పురు షోత్తరెడ్డి ఇరు పార్టీల నాయకులు పోటా పోటీ నినాదాలు చేసు కున్నారు. వైసీపీ కార్యాలయంలో జై జగన్ అంటూ నినా దాలు చేయగా, టిడిపి నాయకులు జై బాల య్య అంటూ నినా దాలు చేశారు, దీంతో సీఐ జనార్ధన్, పోలీసులు కలగ జేసుకొని నాయకు లను సముదాయించి పంపించడంతో పరిస్థితి సద్దుమ ణిగింది.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ కు ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ ను తమ స్వగృహం వద్ద కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ కు వారు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొకన్వీనర్ బసవరాజు., జిల్లా కార్యవర్గ సభ్యులు సి. ఎల్ .లెంకప్ప, కదిరి సీనియర్ నాయకులు ఉత్తమరెడ్డి, మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి సుదర్శన్, బిజెపి కదిరి నాయకులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తి, పాల సేకరణ పై పాడి రైతులకు శిక్షణ కార్యక్రమం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బసవన్న పల్లి ప్రాథమిక పశు వైద్యశాల నందు డాక్టర్ జయ కుమార్ రెడ్డి మరియు పశు వైద్య అధికారుల పర్యవేక్షణలో నేషనల్ ప్రోగ్రాం ఫర్ డైరీ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పశుసంవర్ధక మరియు పరిశ్రమల శాఖ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పరిశుభ్రమైన పాల ఉత్పత్తి మరియు పాల సేకరణ పై పాడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడి సుబ్బదాసు, డిడి పెంచలయ్య, ఎ డి లు అమర్, శివ శంకర్ నాయక్, డైరీ మేనేజర్ నారాయణమ్మ డాక్టర్ పురుషోత్తం మరియు వెటర్నరీ సిబ్బంది హాజరైనారు. వారితోపాటు స్థానిక పాడి రైతులు శిక్షణ తరగతులకు హాజరైనారు. వారు మాట్లాడుతూ బసవన్న పంచాయతీ పరిధిలోని హనుమంతనపల్లి మరియు బసవన్నపల్లి కేంద్రంగా రెండు మహిళా పాడి రైతు సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా సభ్యులు సంఘాలుగా ఏర్పడి స్థానిక బ్యాంకు నందు సంఘం అకౌంట్ ప్రారంభం చేసుకుని ప్రతి నెల పొదుపు చేసుకుంటూ బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహాయం పొంది పాడి రైతులు అభివృద్ధి చెందాలని తెలిపారు. పాల సేకరణ చేయడం అందరూ కలిసి ఒక చోట డైరీ ఏర్పాటు చేసుకొని, ప్రమోటర్ 1 ప్రమోటర్ 2 లుగా ఉంటూ సంఘ ప్రతినిధులు ప్రెసిడెంట్ సెక్రెటరీ చేసుకొని మినిట్ ద్వారా తీర్మానం రాసుకొని ప్రతి లావాదేవీ కి పుస్తక నిర్వహణ అవసరమని తెలిపారు.





# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం**

**కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో మం గళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించి కార్యాచరణను రూపొందించేందుకు జిల్లాలోని కమిటీలను నియమించేందుకు ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయులు, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తోపాటు జిల్లాకు చెందిన వివిధ ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరయ్యారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికలలో పార్టీకి సంబంధించిన కార్యకర్తలు సైనికులు లాగా పని చయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని వెల్లడిస్తూ స్త్రీ శక్తి కార్యక్రమం ఎంతో విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. సూపర్ సిక్స్ హామీలతో రాష్ట్రంలో సూపర్ హిట్ గా నిలిచామని వారు పేర్కొన్నారు. ప్రధానంగా రానున్న ఎన్నికలలో అద్భుతమైన విజయం సాధించేందుకు అందరి కృషి ఎంతో అవసరమని కొనియాడారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరం అని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించి ఆయా క్యాడర్లలో నూతన అభ్యర్థులను నియమించేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులకు తమ దరఖాస్తులను అందించాలని కోరారు. వాటిని పరిశీలించి పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని వారు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలే ప్రధాన లక్ష్యం అన వాటిలో విజయం సాధించేందుకు అందరూ ముందుండి కార్యకలాపాలను నడిపించాలని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళదామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# తాడిపత్రిలో చవితిశోభ

- ఆగమనం అదుర్స్
- యువత కేరింతలతో, నృత్య ప్రదర్శనాలతో, డీజేసౌండ్ లతో గణనాధునికి ఘన స్వాగతం
- మండపాలకు పయనమైన గణనాథుడు
- పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి మహాగణపతి

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో వినాయక చవితి శోభ సంతరించుకుంది. ఆగమనం అదుర్స్ అనేలా వినాయకుడి ప్రతిమలను తీసుకొచ్చే కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహిస్తున్నారు. ఉత్సాహంతో యువత కేరింతలతో, నృత్య ప్రదర్శనాలతో, డీజే సౌండ్ లతో గణపతులకు మండపాలకు స్వాగతం చెబుతున్నారు. వినాయక చవితి అంటేనే యువత పండుగ. నవరాత్రులు వేడుకలు జోరుగా సాగుతాయి. నిమజ్జనం మరింత అట్టహాసంగా సాగుతుంది. కానీ, ఇటీవల ఆగమన కార్యక్రమాన్నే అద్భుతంగా నిర్వహిస్తున్నారు. వాహనాల్లో గణపయ్య ప్రతిమలను మండపాలకు తరలింపులో భక్తుల సందడి వాతావరణం చెప్పనవసరం లేదు. బాణాసంచా పేలుళ్లతో డప్పు వాయిద్యాల మధ్య కూడళ్లలో పండుగ వాతావరణం తలపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ గత ఏడు కన్నా ఈ ఏడు మరింత సందడిగా వినాయక చవితి పండుగను బుధవారం ప్రజలు ఘనంగా భక్తితో జరుపుకోనున్నారు.

**పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి మహాగణపతి**

మట్టితో రూపొందించిన విఘ్నేశ్వరుడికి పసుపు. కుంకుమ, పూలు అలంకరించి వివిధ రకాల పత్రాలతో పూజిస్తే అటు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఇటు పండగను ఆస్వాదించినట్లువుతోంది. దీనికి భిన్నంగా రసాయనాలతో కూడిన ప్రతిమలతో కాలుష్యం పెరిగి వాతావరణం సమతుల్యత దెబ్బతింటోంది. కుమ్మరుల చేత రూపు దిద్దుకుని, సహజ సిద్ధమైన రంగులు అద్దుకుని, గురివిందెలను నేత్రాలుగా, సర్పాన్ని మొల త్రాడుగా, పీఠంపై ఆసీనుడైన మట్టి గణపతే మహాగణపతి. పండుగ రోజు స్వామివారి ప్రతిమను నివాసాల్లోని పూజా గదిలో ప్రతిష్టించి, ఔషధ గుణాల పత్రాలైన (ఆకులు) మాచి పత్రం, వాకుడు, మారేడు, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, తులసి, మామిడి, గన్నేరు. విష్ణుకాంత, దానిమ్మ, దేవదారు, మరువం, వావిలి, జాజి, ఏనుగు చెవి ఆకు, జమ్మి, రావి, మద్ది, జిల్లేడు పత్రాలను స్వామి కడ ఉంచి, భక్తి తో స్వామికి ఉండ్రాళ్ళు, జొన్న కంకులు, ప్రసాదాలు సమర్పించి, పండుగను చేయడం వల్ల ఆయురారోగ్యాలు చేకూరుతాయి. ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, వృక్షాల పత్రాలు (ఆకులు) ఉండడం వల్ల వాటి నుండి ఔషధ వాయువులు విడుదల కావడంతో నివాసాల్లోని రోగాలు కలిగించే సూక్ష్మ క్రిములు నశిస్తాయి, అందులో భాగంగానే పెద్దలు గడపలకు పండుగలకు, పబ్బాలకు మామిడి తోరణాలు అలంకరింప చేస్తారు. మామిడి పత్రం చెట్టు నుండి విడదీసిన తరువాత కూడా ఐదు రోజులు ఔషధ వాయువులను విడుదల చేస్తాయని అన్నది గ్రంథాలలో నిక్షిప్తమై ఉంది. మూడు రోజులు పూజలందుకున్న స్వామిని వ్యవసాయ భూములకు నీరందించే చెరువుల్లో గణపయ్య ప్రతిమలను నిమజ్జనం చేయడంతో ఔషధ గుణాలు కలిగిన పత్రాల వల్ల నీటిలో ఉన్న బ్యాక్టీరియా నశిస్తుంది. ఈ నీటిని తీసుకున్న పశుపక్షాదులు ఆరోగ్యంగా, అనారోగ్యాల బారిన పడకుండా జీవిస్తాయి. వేసవిలో చెరువులు ఎండినప్పుడు చెరువులో మట్టిని వ్యవసాయ భూములకు వినియోగించడం వల్ల భూములు సారవంతమై అధిక దిగుబడులు సాధిస్తాయి. చెట్టును, పుట్టను పూజించే సంస్కృతి, సాంప్రదాయం మనది. అందుకే పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతే మహాగణపతి అంటున్నారు పర్యావరణ ప్రేమికులు.

# కంబదూరు తహసిల్దార్ కార్యాలయానికి నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయండి

**బయట నుంచి తిలకిస్తే ఇది ఏ కార్యాలయమొ తెలియదు**

**ఇలాగైతే తహసిల్దార్ కార్యాలయం గుర్తించేదెలా**

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం కు అనేక ఏళ్లగా తహసిల్దార్ వారి కార్యాలయం కంబదూరు అనే నేమ్ బోర్డు అమలుకు నోచుకోలేదు. తద్వారా వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయంకు విచ్చేసే ప్రజలు నేమ్ బోర్డ్ కనిపించకపోగా తహసిల్దార్ కార్యాలయం ఎక్కడుందో ఏమోనని ఆ గ్రామస్తులను కొత్త వ్యక్తులు అడుగుతూ తెలియక తికమకలతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. తహసిల్దార్ కార్యాలయం బోర్డ్ చిన్న అక్షరాలతో ఆ భవనానికి లిఖించగా ఆ బోర్డు ప్రజలకు కనిపించకపోగా కొత్త ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఈ మండలానికి సంబంధించి 42 గ్రామలు ఉండగా 12 గ్రామ పంచాయతీలు ఉండగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఈ మండలం అతి పెద్ద మండలం



గా గుర్తింపు పొందిన మండలనికి కంబదూరు తహసిల్దార్ కార్యాలయం అని పెద్ద నేమ్ బోర్డ్ లేకపోవడంతో మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యాలయం పక్కనే మండల పరిషత్ కార్యాలయం కలదు. ఆ కార్యాలయంలోనే మండల పరిషత్ కార్యాలయం అని పెద్ద నేమ్ బోర్డ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయానికి కూడా నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా మానవతావాది మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మానవతావాది భారతరత్న మదర్ థెరిస్సా ఆశయ సాధనకు అనుగుణంగా ముందుకు సాగుతామని దళిత జేఏసీ నాయకులు మీనుగ గోపాల్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. మంగళవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో భారతరత్న మదర్ థెరిస్సా 115 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతావాది మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ విదేశీయురాలు అయినా మదర్ థెరిస్సా 1937 మే 4వ తేదీ భారతదేశం లోని కలకత్తా ప్రాంతానికి ఉపాధ్యాయురాలు గా వచ్చినట్లు తెలిపారు. 1951లో భారత పౌరసత్వం తీసుకుని, అక్కడ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధిత ప్రజలను చూసి చెలించి పోయినట్లు గుర్తు చేశారు. తన తండ్రి ఎదుర్కొన్న అనారోగ్య సమస్యను ఇంకెవరు పడకూడదని గ్రహించి, ఉపాధ్యాయురాలు ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. క్యాథలిక్ క్రైస్తవ సన్యాసిగా ఒక సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. మహనీయురాలు మదర్ థెరిస్సా సేవలు గుర్తించిన భారత ప్రభుత్వం మానవతావారికి 1970 లో నోబెల్ శాంతి బహుమతి,1980లో భారతరత్న పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, మారెన్న, చిన్న ముష్టూర్ ఎర్రి స్వామి, పురుషోత్తం, మహేష్, లాలు స్వామి, రామాంజనేయులు, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

**తహసిల్దార్ అనిల్ కుమార్, కరస్పాండెంట్ మారెన్న**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన బెలుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసిల్దార్ అనిల్ కుమార్, రిటైర్డ్ టీచర్లు నాగరాజు పర్వతన్న వీరి చేతులమీదుగా ఉచిత మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ బెలుగుప్పలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం గత 10 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలతో పాటు ఒక మొక్కను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. పర్యావరణం పరిరక్షణకు అవగాహనకు కృషి చేస్తున్న స్కూల్ యాజమాన్యంను అభినందించారు. ముఖ్యంగా పెద్ద పెద్ద వినాయక ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి ) తో వివిధ రకాల రంగులతో తయారుచేసిన ప్రతిమలను నిమజ్జనం చేయడంతో వాతావరణ కాలుష్యంతో పాటు జల కాలుష్యం జరిగి జలచరాసులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అదే మట్టి వినాయక ప్రతిమను నిమజ్జనం చేస్తే మట్టి త్వరగా కరిగి నీటిలో కలసి జలచరాసులకు



ఎటువంటి ప్రాణహాని జరగదన్నారు. అందుకే ముఖ్యంగా ప్రజల్లో మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించాలన్నారు. మొక్కలను కూడా అందచేయడంతో వారి ఇళ్ల ప్రాంగణం, కల్లం దొడ్డిలో మొక్కలు నాటుకోవడంతో పర్యావరణం అభివృద్ధి చెందుతుందన్నారు. సన్ రైజ్ స్కూల్ యాజమాన్యం ఐదు ఆరు సంవత్సరాల క్రితం ఇచ్చిన మొక్కలు నేడు వాటి ఫలాలను ( జామ, సపోటా, సీతాఫలం, నేరేడు, వెలగ ) ప్రజలు అనుభవిస్తున్నారంటే ఎంత గొప్పతనమో తెలుసుకోవచ్చు నన్నారు. అలాగే విద్యార్థులకు పండుగలు సాంప్రదాయాల గురించి వివరించారు. అనంతరం అధికారులు చేతుల మీదుగా 350 మట్టి వినాయక ప్రతిమలను,500 మొక్కలను, ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ, రషీద, నాగవేణి, మమత, నవీన, శిరీష, అంజలి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనర్హులపై వేటు.. అర్హులకే చోటు..



తాడిపత్రి, మేజర్ న్యూస్: గ్రామీణ నేపథం ఉన్న కొందరు కుటుంబ అవసరాల రీత్యా ఎక్కడో స్థిరపడతారు. వ్యవసాయ భూమి ఉన్నా అది ఖాళీగానే ఉంటుంది. కానీ సాగు చేస్తున్నట్లు చూపించి వ్యవసాయ రాయితీలు, పెట్టుబడి సాయం, ఇతర పథకాల్లో లబ్ధి పొందుతున్నారు. ఇకపై అలాంటి వారికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ఆలోచన చేశాయి. కేంద్ర జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసి) ద్వారా ఈ – పంట డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో కొత్త యాప్ తీసుకొచ్చాయి. ఇప్పటివరకు సాగు భూముల వివరాలు మాత్రమే ఇందులో నమోదు చేసేవారు. ఇకపై సాగు చేసినా, చేయకపోయినా ఇందులో నమోదు చేయాల్సి ఉంది. వీరికి బాధ్యతలు:నూతన విధానంలో భూముల సర్వేను వ్యవసాయ, ఉద్యాన, రెవిన్యూ శాఖల అధికారుల సమన్వయంతో చేపట్టాల్సి ఉంటుంది. ఇందులో వ్యవసాయేతర భూములకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను తహశీల్దారు, వ్యవసాయ పంటలకు మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన పంటలకు సంబంధించి ఉద్యాన అధికారికి అప్పగించారు. **ఏం చేస్తారంటే:**పంటల సాగు విస్తీర్ణం, బీడు భూములు, సర్వే నెంబర్ల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. సర్వేలో తిరస్కరించిన వాటిని పూర్తి వివరాలతో ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆ తర్వాత డివిజన్ వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పరిశీలించి ఆమోదిస్తారు. ఎకరం కన్నా తక్కువ భూమి ఉంటే జియో ట్యాగ్ చేసి ఫోటో తప్పక నమోదు చేయాలి. రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామాల్లో పర్యటించి మ్యాపింగ్ చేయాలి. ఐదేళ్లకు పైగా సాగు చేయని భూములు, 14 ఏళ్లలోపు సాగు చేసినవి, ఏడాది నుంచి మాత్రమే సాగు చేయనివి, పొలం గట్టున చెట్లు, ఇతర వివరాలు నమోదు చేస్తారు.

**కొత్త యాప్ తీసుకొచ్చారు:** జాతీయ సమాచార కేంద్రం ద్వారా సాగులో లేని ప్రభుత్వ భూముల వివరాలు తొలగిస్తారని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం 'సూర్య' దినపత్రిక ప్రతినిధితో మాట్లాడారు. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే సర్వేకు అనుసంధానిస్తారన్నారు. ప్రతి రెవిన్యూ గ్రామంలోని రికార్డులను డౌన్లోడ్ చేసుకుని జియో ట్యాగ్ చేస్తారన్నారు. వెబ్ ల్యాండ్ లో పంటలు ఉన్నా లేకపోయినా క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుందన్నారు. దీంతో అర్హులకు మాత్రమే పథకాలు అందుతాయని చెప్పారు.




## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల, పంచాయతీ కార్యాలయం నందు ముందస్తు జాగ్రత్తగా ఆరోగ్య పరిక్షలు డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నందుగొంతు నొప్పి, దగ్గు, జలుబు, జ్వరం తదితర రోగాల నుండి ముందస్తు జాగ్రత్తగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించరు. అలాగే పంచాయతీ కార్యాలయం నందు ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి, డాక్టర్ రిషికేష్ ప్రజలకు తెలిపారు వర్షాకాలం సీజన్లో జ్వరాలు, దగ్గు, జలుబు వస్తాయని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని, అనంతరం జ్వరం వచ్చిన వారికి చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగినది. దోమల నియంత్రణపై అవగాహన కల్పించి, డ్రై డే ఫ్రైడే ప్రాముఖ్యతను గురించి తెలిపారు. గ్రామంలో ఎక్కడ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, నిలువ ఉన్నచోట వేస్ట్ ఆయిల్ కిరోసిన్ లాంటి ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు నివారించడానికి దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వంటి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి , డాక్టర్ రిషికేష్, ఎస్ ఓ నాగరత్న బాయి, సూపర్వైజర్ వెంకటరమణ, విజయ్ కుమార్, సిహెచ్ఓ పద్మావతి పి హెచ్ ఎం సరోజ ఏఎన్ఎం రాధమ్మ, భారతి పంచాయతీ సెక్రెటరీ శివరంజని, హెల్త్ అసిస్టెంట్ గోవిందరాజులు, రామాంజనేయులు, ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగినది.




## సస్యరక్షణ చర్యలు చేపడితే పంటల ఆరోగ్యం సురక్షితం

**మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**

**విడపనకల్లు, మేజర్ న్యూస్:**

రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలు ఆశాజనకంగా, ఆరోగ్యవంతంగా ఉంటాయని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని హంచనహాల్ , పొలికి గ్రామాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన కంది, సజ్జ అంతర పంటగా వేసిన పొలాలను పరిశీలించారు. కంది 35 నుంచి 60 రోజుల కాలవ్యవధిలో ఉందని, ప్రస్తుతం పంట శాకీయ దశలో ఉందని, పంటలో సూక్ష్మ పోషకాలైన ఇనుము ధాతువు లోపం ఉన్నట్లు సూచించారు.

దీని నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అదేవిధంగా యూరియా 20 కేజీలు ఎకరా పొలంలో సాల్ల మధ్యలో వేసి అంతర కృషి చేయాలని అవగాహన కల్పించారు. దీంతో మొక్కలు ఏపుగా పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మన్న, రైతులు మేకల కృష్ణమూర్తి, భీమలింగ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మదర్ థెరిసా జయంతి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం కళ్యాణదుర్గం నందు మదర్ థెరిసా 110వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు అధ్యక్షతన మండల విద్యాధికారి బ్రహ్మసముద్రం ఎంఈఓ ఎం ఓబులపతి అదేవిధంగా కుందుర్పి మండల విద్యాధికారి అయినటువంటి హెచ్ఎం తిప్పేస్వామి, వినియోగదారుల ఫారం అధ్యక్షులు చల్ల కిషోర్ చౌదరి, ఉపాధ్యాయులు రామ్మోహన్, హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి సోమశేఖర్ విద్యార్థులకు మదర్ థెరిసా చేసినటువంటి సేవలను గురించి వివరించడం జరిగినది. మానవసేవయే మాధవ సేవ అని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని వారు చేసినటువంటి సేవలు అన్నిటిని విద్యార్థులకు వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరు కూడా మానవ సేవను అలవాటు చేసుకుని సర్వీసెస్ ని కొనసాగించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

## నారాయణ స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండలం లోని నారాయణ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకు న్నారు. ఇందులో భాగంగా ప్రధానో పాధ్యాయులు గురుప్రసాద్ విద్యా ర్థులకు మంచి జ్ఞానా న్ని ప్రసాదించాలని వినాయక విగ్రహం ప్రతిష్టించి పండ్లు, ఎలక్కాయలు, పిండి పూత సమర్పించి వివిధ పుష్పాలతో అలంకరణ భావించి వినాయకుడిని పూజించారు. అంతేకాకుండా విద్యా ర్థులు వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే మంచి జ్ఞానాన్ని బుద్ధిని ప్రసాదించి అడ్డంకులను తొలగి స్తారని, అలాగే కాలు ష్యానికి హానికరమైన వివిధ రకాల రసాయ నాలతో చేసిన విగ్ర హాల వల్ల మానవు లకు ఇతర జీవులకు ఇబ్బంది కలిగిస్తాయని అందువల్ల మట్టి విగ్రహాలను వాడడం మంచిదని ఈ విష యాలను భవిష్యత్తు తరాలకు కూడా తెలియజేయవలసిన బాధ్యత మీదే అని ప్రిన్సిపల్ విద్యా ర్థులకు తెలియ జేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు



క్లస్టర్ ప్రిన్సిపాల్ సర్ఫరాజ్ , ప్రిన్సిపాల్ గురు ప్రసాద్, అకాడమిక్ డీన్ విశ్వనాథ్, ఏవో రామ్మూర్తి ,వైస్ ప్రిన్సిపాల్ షబానా, ఫరహాన, ఉపాధ్యా యుని ఉపాధ్యా యులు అభినందనలు తెలియజేశారు.

## వినాయక చవితి వేడుకల్లో అపశృతి..

### - యువకుడి విద్యుత్ షాక్ తో మృతి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలలో మంగళవారం అపశృతి చోటు చేసుకుంది. పుట్లూరు మండలం పరిధిలోని కోమటికుంట్ల గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద వినాయక మండపానికి డెకరేషన్ లైట్స్ ఏర్పాటు చేస్తున్న సమయంలో పసుపులేటి రాజేశ్(18) అనే యువకుడు విద్యుత్ షాక్కు గురయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతిచెందినట్లు ధ్రువీకరించారు. యువకుడు తాడిపత్రిలో ఇంటర్ చదువుతున్నారు. పండగ వేళ ఇంటికి రాగా విషాద ఘటన జరిగింది.

**మృతదేహాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి**

విద్యుత్ షాక్ తో మరణించి తాడిపత్రి ప్రభుత్వాసుపత్రి లోఉన్న యువకుడు మృతదేహన్ని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పరిశీలించారు.



అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.